# హాస్యానందం

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక

23వ నవ్వుల వసంతం

సంపూర్ణ హాస్య మాసపత్రిక అక్టోబర్-2025 ₹25






పాలపర్తి రాజగోపాల్, ఉమాదేవి స్మారక

స్మైలెంట్ స్మైల్

కార్టూన్ పోటీ ఫలితాలు



శ్రీ తోరహతుల వెంకటరత్నం, శ్రీమతి వనజాక్షమ్మ దంపతుల

స్మారక పురస్కారం-2025

కార్టూన్ పోటీ ఫలితాలు



శ్రీ తోరహతుల నాగేశ్వరరావు స్మారక

పురస్కారం-2025

కార్టూన్ పోటీ ఫలితాలు

హాస్యానందమే... బ్రహ్మానందం!




**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001. fone: 9676444548

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

**అక్టోబర్-2025**
23వ సంవత్సరం
256 వ సంచిక

ముఖచిత్రం: రితికనాయక్

Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**
email: **hasyanandam.mag@gmail.com**
web: **www. hasyanandam.com**

*FullPillar* : Bnim

*Cartoon Feature Editor*: Bachi

*Creative Team*

Dr. K.Ramakrishna, Jaydev, Sarasi,
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar, Krishna
GopalKrishna, Gandhi, Nagisetty,
Venkat, Bomman, Dayakar, Sangram,

*D.T.P:* P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:* Surya

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga, **Risingsun News Agency**
Shop# 5-4-25/b-8, Farman wadi, Abids,
Agarwala Sweets lane, Hyderabad -500001.
Mobile# 9666680857, 6301072906.

*Publisher& Editor-*
*Ramu.P*

| సంవత్సర చందా- రూ.300/- | 2 సంవత్సరాల చందా- రూ.600/- |
|---|---|


(పోస్టల్ చార్జీలు ఉచితం)

**జీవిత చందా- రూ.5000/-లు**


Gpay *or* Ppay # **9849630637**


*Well Wishers:*
Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Akshagna Vidya Venkat
Dr.V.V.Rama Kumar

*Prize Sponsers*
K.V.V.Satyanarayana
Akshagna Publications
*Cartonist* JSR
K.Sundaresayya & Satyavathi
Md.Raj Mohammed
Nimmi Madhubala
Srikanth Sarma




*Smile In Every Page... Satisfaction in Every Smile*











# ఎక్కడెక్కడ ఏమున్నాయి?...


**కథలు**

| | | |
|---|---|---|
| నాకు నువ్వు నీకు నేను | -మోపూరు పెంచల నరసింహం | -22 |
| సంఘర్షణ | -పద్మ పైడిమర్రి | -32 |
| దోమల పంచాయతీ | -వి.ఆర్. ప్రసాద్ | -36 |
| ప్రేమకు పరాకాష్ట | -బుద్ధవరపు కామేశ్వరరావు | -39 |
| పెళ్ళిలో గందరగోళం | - బొందల నాగేశ్వరరావు | -44 |

**శీర్షికలు**

| | | |
|---|---|---|
| ఈనెల ప్రోత్సాహక బహుమతులు | | -8 |
| వాక్చిత్రం | -సుధామ | -24 |
| స్మైల్‌స్టార్స్ | -రామ్‌ప్రసాద్ | -26 |
| ఇండియన్ ఇంక్ | -టి.నందేషు రావు | -34 |
| నవ్వులాట | -గాంధీ మనోహర్ | -40 |
| వెనక్కి వెళ్ళే కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -46 |
| పదానందం | -పోపూరి విశ్వనాథ్ | -50 |

**సీరియల్స్**

| | | |
|---|---|---|
| కొంగుచాటు కృష్ణుడు | -యండమూరి వీరేంద్రనాథ్, యర్రంశెట్టి శాయి | -14 |
| సినిమా తీద్దామా? | -గొలుసు సీరియల్ | -28 |

**ప్రత్యేకం**

| | |
|---|---|
| హాస్యానందమే బ్రహ్మానందం! | -10 |
| సైలెంట్ స్మైల్ కార్టూన్ పోటీ ఫలితాలు | -12 |
| శ్రీతోరహతుల వెంకటరత్నం, శ్రీమతి వనజాక్షమ్మ దంపతుల స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు | -18 |
| శ్రీతోరహతుల నాగేశ్వరరావు స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు | -20 |

**కార్టూన్ శీర్షికలు**



| | | |
|---|---|---|
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -16 |
| నవ్వుకొమ్మచ్చి | -సరసి | -17 |
| పంచ్ ఫ్రేమ్ | -కృష్ణ | -41 |
| రిటైర్డ్‌లైఫ్ | -బొమ్మన్ | -47 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -48 |

**ఈ సంచికలో కార్టూనిస్టులు**

- జయదేవ్
- సరసి
- గాంధి
- బొమ్మన్
- బీవీఎస్
- సునీల్
- రామ్‌శేషు
- కృష్ణ
- టి.ఆర్.బాబు
- వినోద్
- శేషిరెడ్డి
- బొమ్మన్
- పద్మ
- మోహన్‌కుమార్
- గుత్తుల శ్రీనివాస్
- ఆదినారాయణ
- బాచి
- అరుణ్
- పెండేల
- ప్రసిద్ధ
- నాగిశెట్టి
- డేవిడ్
- గోపాలకృష్ణ
- శంబంగి
- శర్మ
- కాజప్రసాద్
- చక్రవర్తి
- టి.భాస్కర్
- ఎన్.ధీరజ
- శేఖర్
- ఓంకార్
- దొరశ్రీ
- స్వాతికృష్ణ
- శేఖర్‌బాబు
- హరి
- రామ్‌ప్రసాద్
- గిరి
- విజయ్
- సాయికృష్ణ
- హరికృష్ణ
- ఉత్తమ్
- భాను
- జేఎన్నెమ్
- శిరి
- సుబ్బు
- షేక్ సుభాని
- ప్రణు
- సాయిరామ్
- తోపల్లి ఆనంద్
- కన్నాజీరావు
- సురేష్
- అర్జున్
- శ్రీధర్
- రాగతిరమ




**గమనిక:**

ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది అభిమతం కాదు. ఇందులో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

# హాయ్...సానందంగా...

**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... హాస్యప్రియులకు...**
**సన్నిహితులకు విజయదశమి శుభాకాంక్షలు!**

**న**వ'నాగరీకులమై... మనుగడసాగిస్తున్న మనం ఇప్పుడు 'నవ' అనే మాట కచ్చితంగా అన్వయించుకుని బ్రతుకుతున్నాం! అన్ని రంగాలలో పరుగులతోపాటు సమీకరణలతో జీవనం సాగిస్తున్నాం. 'ఇది' మా జీవన విధానం అనే ఒక కొత్త 'జీవన శైలీ' ఎవరికి వారు ఏర్పరచుకోవటం గమనించదగ్గ మార్పు. వృత్తిరంగాలలో, ఉద్యోగ నిర్వహణలతో పాటు మనం జరుపుకునే 'పండుగ' విధానాలు కూడా మార్చేస్తున్నాం! నలుగురు కుటుంబ సభ్యులు కూడా కలుసుకుని ఆనందంగా జరుపుకోలేని పండుగలు నిజంగా 'నవ' జీవన విధానమై కూర్చుంది! ఎందుకు ఇలా?... ఎక్కడుంది సమస్య?... లోతుకి వెళ్ళకుండా మామూలుగా ఆలోచించినా తట్టే ఆలోచన... మనల్ని మార్గదర్శకం చేసే 'పెద్దల' నిర్లిప్తత, నిస్సహాయతే దీనికి కారణం. అందరూ బిజీయే! ఖాళీగా ఉన్న పెద్దవాళ్ళు కూడా బిజీయే! అయితే ఇక్కడో కొత్త కోణం ఆవిష్కరించబడింది. కాస్త చేదుగా ఉన్నా వాస్తవం ఇది. ఒకప్పుడూ పెళ్ళయిన తరువాత భార్యాభర్తలది ఒకటే ఇల్లు! ఒకటే సంసారం! కానీ ఇప్పుడు ఇద్దరి సంపాదన (వ్యక్తిగతం) మూలంగా 'నీ అమ్మా నాన్నా...' 'నా అమ్మానాన్న' అనే పోటీలతో ఎటూ చెందకుండా అయిపోతున్నారు ఈ నవతరం! చెప్పేవారు లేరు. ఎవరి స్వార్థం వారిది! ఒక కుటుంబం స్థితి గతులు మార్పు చెందేది పెళ్ళి అయిన తరువాతే! ఆ 'టర్నింగ్ పాయింట్' 'అహా'లతో ముడిపడిందంటే... 'నీది నీకు...నాది నాకు' అనే పరిస్థితి ఏర్పడక తప్పదు!... ఇక పండుగలు, పబ్బాలకు అందరూ కలిసి ఆనందించేందుకు సమయం ఎక్కడిదీ? వంతు(పంతా)లతోనే కాలం గడిచిపోతుంటే... అయితే ఇక్కడ చర్చించిన విషయం చిన్నది మాత్రం కాదు!... మనం ఏం కోల్పోతున్నామో... ఎందుకు కోల్పోతున్నామో... మన ఇంగిత జ్ఞానంతోనే ఆలోచించాలి... అందరూ కలిసి పండుగ చేసుకోవాలా?... లేకపోతే ఈ 'నవతరం' పద్ధతిలోనే 'నేనూ నా పిల్లలు' అంటూ ఈ కొత్త సంప్రదాయాన్ని కొనసాగించాలా?... ఆలోచిద్దాం!
అందరూ ఆనందంగా... ఆరోగ్యంగా ఉండాలని
కోరుకుంటూ...







✦ **శ్రీలేఖ పి.ఎస్. సికింద్రాబాద్**

**రా**ముగారి "హాయ్...సానందంగా...లో 'సెల్‌ఫోన్‌లతో జాగ్రత్త' అనే జాగ్రత్త (caution) కనిపించింది. Excellent. అందరు దాని వాడుక కొరకు సమయ పట్టిక పెట్టుకోవాలి. అప్పుడు 'సెల్‌ఫోన్' మన ఆధీనంలో ఉంటుంది. దాని వాడుక పై నియంత్రణ వస్తుంది. యీసారి రామకృష్ణ గారి రచన 'తెలుగా మజాకా' తిరిగి (మళ్ళీ) ఇచ్చారు. ధన్యవాదాలు. టీవీ యాంకర్లకి తరచు 'తెలుగు-భాష-వాడుక-వ్యాకరణం' లో శిక్షణ ఇస్తే అభివృద్ధి చెందుతారు. అని చెప్పకనే చెప్పింది. వెనక్కి వెళ్ళే కథలు (ఆ ఉద్యోగం అందుకే). కొత్తగా ఉన్నది. హాస్యం, సస్పెన్స్ రెండూ కలిసిన సృజనాత్మక రచన- 'అపరంజి బొమ్మ' ఉత్కంఠంగా సాగింది. ఆఖరికి ప్రేమికులను కలిపారు. నవ్వులాటలో ప్రేమలు తారు-మారు అవ్వడం వింతగా అనిపించింది. మన హృదయాల్లో నిలిచిన 'క్రోక్విల్' శంకు' వ్యాసం అబ్బుర పరిచింది.

✦ **ఆర్.గోపాలకృష్ణ, ఖమ్మం**

సెప్టెంబర్ హాస్యానందం చాలా బాగుంది. ముఖ్యంగా ఈ సంచికలో ప్రచురించిన నాలుగు కథలు కొత్త ఇతివృత్తాలతో నవ్వులు పంచడంలో సఫలీకృతమయిందనే చెప్పాలి. ఈ కథలకు ప్రచురించిన బొమ్మలు కూడా చాలా ఆకర్షణీయంగా ఉంది. తెలుగులో ఏకైక హాస్య పత్రిక అనే పేరు వేయటమే కాదు... నూటికి నూరుశాతం చిత్తశుద్ధితో ప్రచురిస్తున్న మీకు అభినందనలు.



✦ **సిహెచ్. వైష్ణవి, హైదరాబాద్**

**హా**స్య పత్రిక లేని లోటు (తెలుగులో) తీరుస్తున్న మన హాస్యానందం చిరకాలం వర్ధిల్లాలి! ఆరోగ్య కరమైన హాస్యంతో వెలువడుతున్న ఈ పత్రికలో కథలు, కార్టూన్లు నవ్వించడంలో పోటీ పడుతున్నాయి అనడంలో అతిశయోక్తి లేదు. మీ కృషి పత్రికలో ప్రస్ఫుటమవుతుంది.

✦ **జి.వి.రాజశేఖర్, విజయవాడ**

**హా**స్యానందం సెప్టెంబర్ పత్రికలో ప్రచురించిన కథలు, కార్టూన్లు, శీర్షికలు చాలా బావున్నాయి. ముఖ్యంగా 'హాయ్... సానందంగా' లో ఎడిటర్‌గారి సెల్‌ఫోన్ వ్యథ నేటి పరిస్థితులకు అద్దం పట్టింది. ఇంకా ఈ సంచికలో ప్రచురించిన 'శంకు'గారి వ్యాసంలో ఆయన కార్టూనింగ్ కోసం చేసిన కృషి మాకు తెలియజేసినందుకు ధన్యవాదాలు. చివరిపేజీ పదానందం నిజంగా పదాలతో ఆనందాన్ని ఎలా పొందుతామో నిరూపిస్తుంది.




హాస్యానందం ఆప్తులు...

శ్రేయోభిలాషి

కళారత్న బ్నిం గారికి

జన్మదిన శుభాకాంక్షలు!

ఇంటిల్లిపాదిని అలరిస్తున్న
ఏకైక తెలుగు హాస్యమాస పత్రిక

**ఈ పేజీ మీ కోసమే కావచ్చు!**
**మీ వ్యక్తిగత**
**(పుట్టినరోజు, వివాహ శుభాకాంక్షలు),**
**వాణిజ్య ప్రకటనలు హాస్యానందంలో**
**ప్రకటించుకోండి!**
**హాయిగా నవ్వుకుంటూ...**
**ఆనందంగా ఉన్నప్పుడే నవ్వుల మధ్య**
**మీ ప్రకటన్ని పాఠకులు**
**ఆహ్లాదంగా ఆస్వాదిస్తారు.**
వివరాలకై **9849630637** కి
ఒక్క ఫోన్ చేయండి!




## ఈ నెల ప్రోత్సాహక బహుమతులు


**4500 రూపాయల బహుమతులు**

మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో **ప్రతి నెలా** హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి కొన్ని మంచి కార్టూన్లకు **ఇచ్చే ప్రోత్సాహక బహుమతులు.**



'కార్టూన్ మిత్ర'
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
**ఈ కార్టూన్‌కి రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.











**శ్రీమతి నమ్మి మధుబాల**
**(బాపు రమణల లోగిలి-ఫేస్బుక్ గ్రూప్)**
కార్టూన్ కళ పై ఆరాధనతో... ఈ మూడు ప్రోత్సాహక బహుమతిగా **1000 రూపాయలు ఇస్తున్నారు.**


- మొదటి బహుమతి- **రూ.500/-లు**
- రెండవ బహుమతి- **రూ.300/-లు**
- మూడవ బహుమతి- **రూ.200/-లు**



**అక్షజ్ఞ పబ్లికేషన్స్ వారు**
**ఒకో కార్టూన్‌కి రూ.500/-లు**
**చొప్పున ఈ రెండు కార్టూన్లకు**
**1000 రూపాయలు**
బహుమతి ఇస్తున్నారు.

AKSHAGNA PUBLICATIONS








**శ్రీకుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి వార్లు**
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.











కార్టూనిస్ట్ **శ్రీ జె.ఎస్.ఆర్.**
(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.






కార్టూనిస్ట్
**ఎమ్.డి. రాజ్ మహమ్మద్ గారు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.




**ప్రతి నెలా బహుమతులే!**

ప్రతి నెలా హాస్యానందంకు
వచ్చే కార్టూన్లలోంచి
**8 మంచి కార్టూన్లకు బహుమతులు**
ఇస్తున్నారు కార్టూన్ ఇష్టులు!

# హాస్యానందమే బ్రహ్మానందం!

**-హాస్యబ్రహ్మ శంకర నారాయణ**

**మనుషులకు ఆనందం రకరకాలుగా వస్తుంది. మానవ రసాలయిన నవరసాలు ఆనందానికి ఆయువు పట్టులు. అందుకే మనిషి వాటిని పట్టుకొని వేలాడుతాడు. వేళా పాళా కూడా చూసుకోడు. నవరసాల్లో శృంగారం రసరాజమని,హాస్యానిది ద్వితీయ స్థానమని అంటారు కానీ హాస్య రసానిది అద్వితీయ స్థానమనడంలో తిరుగులేదు. శృంగార హాస్య రసాలను పోల్చి చూస్తే ఇది తేట తెల్లమవుతుంది.**

శృంగారం ప్రాణులపుట్టుకకు కారణమవుతుంది కాబట్టి అది నెంబర్1 అంటారు. కానీ అది సరికాదు. ఉదాహరణకు మనిషి పుట్టడానికి శృంగారం కారణమే కానీ సుఖంగా బతకడానికి కారణం కానే కాదు.

పెళ్లి అయిన వాడు ఎందుకు అయిందా అని ఏడుస్తుంటాడు. కాని వాడు ఎందుకు కాలేదా? అని ఏడుస్తుంటాడు. ఎటోచ్చి శృంగారం వల్ల మిగిలేది ఏడుపే.

హాస్యానికి సంసారి అయినా ఫర్వాలేదు. సన్యాసి అయినా ఫర్వాలేదు. శృంగారం భార్యాభర్తల మధ్యనే ఆమోదయోగ్యం. తేడా వస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుంది. కటకటలు, కటాకటాలు. సరసానికున్నట్టు హాస్యానికి వరసల్లేవు. భార్యాభర్తలు, బావా మరదళ్ళు, తల్లీ కొడుకులు, తండ్రీ కూతుళ్లు, ఏ వరస అయినా నో ప్రాబ్లం.

శృంగారం అనుభవించడానికి మనుషులు ఒకరి కొకరు దగ్గరుండాలి. ఆన్ లైన్ లేదు. హాస్యానికి ఆ అవసరమే లేదు. ఆఫ్ లైన్‌తో పాటు ఆన్ లైన్ కూడా ఓకే. శృంగారం పక్కదారి పడితే ఎయిడ్స్ ప్రాబ్లెం రావచ్చు. పోలీస్ రెయిడ్స్ ప్రాబ్లెం రావచ్చు. హాస్యానికి ఇటువంటి సమస్యలేమీ లేవు.

హాస్యానికి వయోభేదం లేదు... లేత వయస్సు వాడయినా తాత వయసు వాడయినా హాస్యాన్ని ఆస్వాదించడానికి ఇబ్బందేమీ లేదు. పైగా వయస్సు పెరిగితే శృంగార శక్తి తగ్గుతుంది, హాస్య శక్తి పెరుగుతుంది.

శృంగారానికి రాత్రి ముఖ్యం. హాస్యానికి అలా కాదు. రాత్రి అయినా ఫర్వాలేదు. పగలు అయినా ఫర్వాలేదు. శృంగారానికి వాతావరణం చల్లగా ఉండాలి. హాస్యానికి పండు వెన్నెల అయినా ఒకటే మండు టెండలయినా ఒకటే. శృంగారం వల్ల జనాభా పెరుగుతుంది. హాస్యం వల్ల ఆ సమస్యే ఉత్పన్నం కాదు. శృంగారానికి చలికాలం మంచిది. హాస్యానికి ఏ కాలమైనా మంచిదే.

శృంగారం పబ్లిక్‌గా ప్రదర్శించడానికి వీల్లేదు. హాస్యాన్ని పబ్లిక్‌గా నయినా, ప్రయివేట్‌గానయినా ప్రదర్శించవచ్చు.

ఇటువంటి కారణాల వల్ల శృంగారం కన్నా హాస్యమే మేలు అని మేల్స్, ఫిమేల్స్ అందరూ నొక్కకుండానే వక్కాణిస్తారు. హాస్య రసం ముందు శృంగార రసమే బొక్కా బోర్లా పడ్డప్పుడు... బోరు కట్టే రసాలు ఏమి నిలుస్తాయి?

వీర రసం ఆహా ఓహో అంటారు... ప్రత్యర్థిని చంపిన వాడే కదా వీరుడనిపించుకుంటాడు. ఎదుటివాణ్ణి చావగొట్టి గానీ కనీసం చావగొట్టి చెవులు మూసిన వీరత్వం ఏమి వీరత్వం! చచ్చిన వాడిది వీర మరణమంటారా? మనిషి చచ్చి సాధించేది ఏముంటుంది? వీరత్వం వల్ల వచ్చే విజయం ఎప్పుడూ నెత్తుటి కూడే. చచ్చిన వాడిని చూస్తే బాధే కదా! చచ్చిన వాడిని ఒక కవి 'ఎవడైతేనేం వాడు ఒక తల్లికి ముద్దుబిడ్డ' అని బాధగా వర్ణించాడు.



అద్భుతం సూపర్ కావచ్చు కానీ అది ఎప్పుడు జరగాలి?

కళ్ళు కాయాలి, ఒళ్ళు ముడతలు పడాలి తప్ప అది అంత తేలిగ్గా ఊడి పడేది కాదు. ఇక కరుణ రసం. అదంటే ఏడుపే. చూస్తూ, చూస్తూ ఆ రసానికి ఎలా పట్టం కడతాం?

పోయి పోయి ఇక బీభత్సం, భయానకం, జుగుప్స వంటి రసాల

**రసాల మార్కెట్‌ను సర్వేశ్వరుడు సర్వే చేసినా సూపర్‌గా తేలేది హాస్యమేగా! శృంగారానికి కారణ 'బూతు'దయిన మన్మధుణ్ణి సాక్షాత్తు పరమశివుడే మూడో కన్ను తెరిచి బూడిద చేసినప్పుడు శృంగార రసం హాస్యంతో పోటీకి బరిలో ఎలా నిలుస్తుంది? పొరపాటున నిలిచినా ఎలా గెలుస్తుంది? అంతెందుకు? హాస్యాన్ని అగ్రస్థానంలో నిలబెట్టడానికి మన 'గణపతి' ఎలాగూ ఉన్నాడు కదా!**

గురించే చెప్పాలి. చలికి, చెలికి వణికించే రసాలు ఉండగా ప్రాణాలు అరచేతిలో పెట్టుకునేట్టు చేసి వణికించే రసాలు ఎందుకసలు? వాటి గురించి చెప్పడమంటే ఏడ్చి మొహం కడుక్కున్నట్టే.

ఈ రసాల మార్కెట్‌ను సర్వేశ్వరుడు సర్వే చేసినా సూపర్‌గా తేలేది హాస్యమేగా!

శృంగారానికి కారణ 'బూతు'దయిన మన్మధుణ్ణి సాక్షాత్తు పరమ శివుడే మూడో కన్ను తెరిచి బూడిద చేసినప్పుడు శృంగార రసం హాస్యంతో పోటీకి బరిలో ఎలా నిలుస్తుంది?

పొరపాటున నిలిచినా ఎలా గెలుస్తుంది?

అంతెందుకు? హాస్యాన్ని అగ్రస్థానంలో నిలబెట్టడానికి మన 'గణపతి' ఎలాగూ ఉన్నాడు కదా!

ఇంకా ఎవ్వరైనా మోకాలు అడ్డు వేస్తే శృంగారం వల్ల కీలు విరిగి 'కథ అడ్డం తిరిగిన గిరీశం రంగ ప్రవేశం చేసి హాస్యమూ జిందాబాద్ అనిపిస్తాడు.

హాస్యమేరా జీవితం...
హాస్యమేరా శాశ్వతం...
అని 'చాట్' ఇంపు చేసి చెబుతాడు.

అయినా చచ్చినా నవ్వము గాక నవ్వం, పదవులు తప్పినా... పెదవులు విప్పము గాక విప్పం అనే మ్యాజిక్ చేసి ఒక లాజిక్ తేవచ్చు.

శృంగారమైనా, వీరమైనా, హాస్యమైనా ఏ రసమైనా అతిగా అనుభవిస్తే చివరికి వచ్చేది నీరసమేగా! కాబట్టి నీరసమే గ్రేట్ అనవచ్చు.

అయితే ఈ వాదన కూడా హాస్యంలో భాగమే. హాస్యంలో భోగమే.

ఇంతకీ ఏ రసం వల్ల తిరుగులేని, పరుగు లేని ఆనందం వస్తుందని చర్చిస్తే ఏతా వాతా తేలేదేమిటంటే...

'హాస్యానందమే బ్రహ్మానందం' అని!

ఏమంటారు బ్రహ్మానందం గారూ?!




**వండర్ బుక్ అఫ్ రికార్డ్స్‌లో హాస్యబ్రహ్మ శంకర నారాయణ**

హాస్య బ్రహ్మ, ప్రముఖ హాస్యావధాని శ్రీ శంకర నారాయణ వండర్ బుక్ అఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్నారు.

త్యాగరాయ గానసభ కళా సుబ్బారావు కళావేదికలో, సెప్టెంబర్, 3న త్యాగరాయ గాన సభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కో ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ గార్లు శ్రీ శంకర నారాయణకు ఈ రికార్డ్ ప్రదానం చేశారు.

దేశ విదేశాల్లో వేలాది హాస్య కార్యక్రమాలు నిర్వహించిన శంకర నారాయణ గారు గత 27సంవత్సరాల నుంచి 550 హాస్యావధానాలు చేశారని... త్యాగరాయ గాన సభలోనే 25 గంటల పాటు నిర్విరామ ప్రజా హాస్యావధానం నిర్వహించారని వీటిని గుర్తించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్ నేషనల్ వారు రికార్డ్ ఇచ్చారని నరేందర్ గౌడ్, కళా జనార్దన్ మూర్తి తెలియజేశారు.

శంకర నారాయణ ప్రపంచవ్యాప్తంగా హాస్యావధానాలు చేసి మరిన్ని అవార్డులు, రికార్డులు సాధించి మరిన్ని పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని జనార్ధన మూర్తి ఆకాంక్షించారు.



# పాలపర్తి రాజగోపాల్, ఉమాదేవి స్మారక సైలెంట్ స్మైల్ కార్టూన్ పోటీ ఫలితాలు




**రాతతో పని లేని... నవ్వించే గీతలు !**





నా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం, మన ఎడిటర్ రాము గారి ప్రోత్సాహంతో నిర్వహించిన ఈ పోటీకి దాదాపు 200 పైగా కార్టూన్లు మాకు అందాయి. అందరి ప్రయత్నం అద్భుతంగా ఉంది. కానీ 10 బహుమతులే ఇవ్వగలం కాబట్టి, వడపోత గట్టిగా చేయవలసి వచ్చింది. చూడగానే అర్ధమయి, చిరునవ్వు నిచ్చే వాటికి, పెద్దపీట వేశాము. ఇంతగా ఈ పోటీని ఆదరించి, తమ కార్టూన్‌లను పోటీకి పంపిన కార్టూనిస్ట్ మిత్రులందరికీ నమస్సులు, విజేతలకు మా అభినందనలు. **– శ్రీకాంత శర్మ పాలపర్తి**

**ఒకో కార్టూన్‌కి 1000 రూపాయల నగదు బహుమతి**



















షరతులు వర్తిస్తాయి


Seshi







కథ-కథనం


**యండమూరి వీరేంద్రనాథ్**

**యర్రంశెట్టి శాయి**





# కొంగుచాటు కృష్ణుడు



**గతంలో...** మనుషుల్ని సృష్టించడం చాలా సులభమని, భర్తతో సవాలు చేసి సరస్వతి ముగ్గురు మగ పిల్లల్ని, ఇద్దరు ఆడపిల్లల్ని సృష్టించింది. సరస్వతి సృష్టించిన మొదటి మనిషి పేరు మల్లెమాల బోసు. స్కూల్లో సైన్స్ టీచరు. సరస్వతి సృష్టించిన రెండో వాడు గూటాలపల్లి ఆనందరావు, అమ్మాయిల కోసం ఎన్ని వేషాలైనా వేయటానికి వెనుదీయక పోవటం అతడి చెడుగుణం. మూడోవాడు సాత్వికరావు, పరమ సాత్వికుడు! సరస్వతి సృష్టించిన రెండో అమ్మాయి రాధ. సాత్వికరావు ఆత్మహత్య ప్రయత్నంలో బతికిపోయి...లలిత దగ్గరకు చేరతాడు. బోసు కూడా ఆత్మహత్య విఫలయత్నంలో రాధకి ఎదురౌతాడు... **ఆ తర్వాత...**

**అదిరి పడి "వ్వాట్?" అని అరిచాడు అతడు.**

**"అవును! హ్హా ...హ్హా... 5 రూపాయలు ఇస్తాం" అన్నాడు ట్రిబుల్-జీరో.**

**"ఎక్కడ?"**

**"మున్సిపల్ స్కూల్లో..."**

**"నాకేమీ అర్థం కావట్లేదు. అక్కడ ఎవరు ఉంటారు? అక్కడ డ్రాయర్ ఎందుకు తెరవాలి? ఒకవేళ అది అమ్మాయిల స్కూల్ అయితే పోక్సో కింద పోలీసులు వెంటనే అరెస్ట్ చేస్తారు. బాయ్స్ స్కూల్ అయితే అబ్సీనిటి కింద చావ బాదుతారు...**

...అయినా మున్సిపల్ స్కూల్లో డ్రాయర్ తెరవటం ఏంటి?... దానికి అయిదు రూపాయలు ఏమిటి? నేను డ్రాయర్ తెరిచి మీకూ, వాళ్ళకీ... ఇదేం క్షుద్ర కోరిక మీకు?"

బషీర్ కల్పించుకొని- "చంద్రబోస్ అనే సైంటిస్ట్ ఒక గొప్ప ఫార్ములా కనుక్కున్నాడు. ఆ పేపర్స్ మాకు కావాలి. ఆ సీక్రెట్ పేపర్స్ స్కూల్ ప్రయోగశాల డ్రాయర్లో ఉన్నాయి. వాడికీ నీకూ దగ్గర పోలికలు ఉన్నాయి. వాడి రూపంలో వెళ్లి వాటిని తీసుకొస్తే డబ్బు ఇస్తాం."

"వాళ్లు పట్టుకుంటే?..."

"నేను అదే స్కూల్లో పనిచేస్తున్నాను. అక్కడ అందరూ నాకు తెలుసు. వాళ్ళు పట్టుకోరు. నేను పక్కనే ఉంటాను."

"ఆ పేపర్స్‌తో మీకేం పని?"

"ప్రశ్నలు అడక్కు. గూఢచారులు ప్రశ్నలు అడుగుతారు. సమాధానాలు చెప్పరు. చెప్పిన పని చెయ్. అయిదిస్తాం!"

"గూఢచారులు అంటున్నారు. దేశ రక్షణకు సంబంధించిన పేపర్స్ అన్నారు. అయిదు లక్షలకు తక్కువ కాకుండా చేయను."

"చేయకపోతే చంపేస్తాం. ఆఖరి మాట ఆర్రూపాయలు ఇస్తాం... చేస్తావా చేయవా?..." మెడ వెనుక పెన్సిల్ కదుపుతూ అన్నాడు.

"చేస్తాను!" అన్నాడు.

అతన్ని తీసుకొని ఇద్దరూ స్కూల్‌కి వెళ్ళారు. లోపలికి వెళ్ళటం అంత కష్టం కాలేదు. ఎనిమిదో క్లాస్ తరగతి గది పక్కనే సైన్స్ లాబ్ ఉంది. తన దగ్గర ఉన్న తాళం చేతులతో బషీర్ ప్రయోగశాల తలుపులు తీశాడు. అక్కడ ఒక మూలగా ఉన్నది ఆ బల్ల. బల్లపై భాగాన అరిచేత్తో గట్టిగా కొట్టి, డ్రాయర్ కింద నుంచి మోకాళ్ళతో మూడు సార్లు కొడితే, అది తెరుచుకుంది.

డ్రాయర్ లోపల కాగితాల కట్ట కనబడింది.

ట్రిబుల్-జీరో మొహం ఆనందంతో విచ్చుకుంది.

"అవే... అవే!" అన్నాడు ఉద్వేగంతో.

అతను ఆ పేపర్స్ చదివి- "ఇవి ఫార్ములా కాగితాలు కావు. స్టూడెంట్స్ రాసిన ఆన్సర్ షీట్లు." అన్నాడు.

ఇద్దరి మొహాలు వాడి పోయాయి.

"అవునా?" అన్నాడు బషీర్.

"కావాలంటే చదువు!"

"మాకు చదువు రాదు!" అన్నాడు ట్రిబులో జీరో.

"చదువు రాకుండా సీక్రెట్ ఏజెంట్స్ ఎలా అయ్యారు? ఏ దేశం మీది?... ఏం బషీర్... లెక్కలు చదవటం కూడా రాని నువ్వు సీక్రెట్ ఏజెంట్ అయ్యావంటే నీది పాకిస్తానా? మా దేశంలో స్లీపర్‌గా ఉన్నావా?"

"గూఢచారులు సమాధానాలు చెప్పరు. కేవలం ప్రశ్నలు అడుగుతారు. ఇంత కష్టపడినా ఫలితం దక్కలేదు. ఆ ఎలుకని చూసి చంద్రబోస్ ప్రయోగం సక్సెస్ అయిందనుకుని పొరబాటు పడ్డాం. పద పోదాం!" అన్నాడు బషీర్.

ముగ్గురు బయటికి వచ్చారు.

"థాంక్యూ బై" అన్నాడు బషీర్.

"నా ఆర్రూపాయలు?"

"పని కాలేదు కదా! డబ్బులు లేవు!"

"నా మెడ వెనుక పెట్టిన అదే పెన్సిల్‌తో ఇప్పుడు మీ ఇద్దరినీ నేను చంపేస్తా. అగ్రిమెంట్ అగ్రిమెంటే."

ఇలా దాదాపు అరగంట వాదులాట జరిగిన తర్వాత నాలుగు రూపాయలకి బేరం కుదిరింది. తిట్టుకుంటూ వాళ్ళు అతడి చేతిలో డబ్బులు పెట్టారు. అవి తీసుకుని అతను వెళ్తూ ఉంటే...

"ఇదిగో ఆనందరావ్! ఆగు. ఈ విషయం బయటపడిందంటే నువ్వు ప్రాణాలతో మిగలవు గుర్తుంచుకో!" అని హెచ్చరించాడు త్రిబుల్-జీరో.

అతడు వెళ్లిపోయాక ఇద్దరు గూఢచారులూ తమ స్థావరం పక్కనే వెంకటేశ్వర కిళ్ళీ షాపు వైపు నడవసాగారు.

కొంతదూరం వెళ్ళాక ఏదో స్ఫురించినట్టూ బషీర్ సడన్‌గా ఆగిపోయాడు. త్రిబుల్-జీరో అతడి వైపు 'విషయం ఏమిటి' అన్నట్టు చూసాడు.

"నీకు వాడి మాటలు గుర్తు ఉన్నాయా?"

"హ్హి హ్హి... ఏం మాటలు?"


"వాడు మాటల సందర్భంలో 'నీకు లెక్కలు కూడా రావా బషీర్?" అన్నాడు.


"అవును అన్నాడు. హ్హి హ్హి ..రావు! నీకే కాదు. నాకూ రావు... నిజమేగా! అయితే?"

"వాడి పేరు నాకు ఎలా తెలిసింది? సారీ... నా పేరు వాడికి ఎలా తెలిసింది?"

త్రిబుల్-జీరో అదిరి పడ్డాడు. మొహం వాడిపోయింది.

"అంటే...మనం చంద్రబోసునే పట్టుకొని వాడి డ్రాయరు వాడి చేతే తెరిపించామా?... వాడి పేపర్లు వాడికే ఇప్పించామా? హే అల్లా...






ఇది తెలిస్తే బాస్ మనల్ని చంపేస్తాడు".

ఈ సంభాషణ ఇలా జరుగుతున్న సమయానికి చంద్రబోస్ వీధి లైటు వెలుతురులో ప్రధానమంత్రికి ఉత్తరం రాస్తున్నాడు.

"నా పేరు చంద్రబోస్... ఈ ఉత్తరంతో పాటూ కొన్ని పేపర్స్ పంపిస్తున్నాను. మీ శాస్త్రజ్ఞులతో వీటిని పరిశీలించి నిర్ధారించుకోండి. ఈ ప్రయోగం నేను పూర్తి చేశాను. ఫలితాలు బాగా కనబడ్డాయి. నా మాటల మీద నమ్మకం లేకపోతే ఢిల్లీ నుంచి ఎవరినైనా పంపించండి. మా ఇంట్లో ఎలుకను చూపిస్తాను. ఇది నా అడ్రస్. మీ చంద్రబోస్"

బషీర్ ఇచ్చిన 4రూపాయలతో ఆ ఉత్తరాన్ని మరుసటి రోజు పోస్ట్ చేశాడు.

✦✦✦

"నేను ఒక అబ్బాయిని పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను పెదనాన్న!" అన్నది జయలక్ష్మి.

"ఎప్పుడు చేసుకోవాలనుకుంటున్నావమ్మా?" ఆప్యాయంగా అడిగాడు జగ్గూభాయ్.

"ఎంత తొందరగా వీలైతే అంత. రెండు మూడురోజుల్లో అయితే ఇంకా మంచిది."

"తప్పకుండా! మీ నాన్నకి నేను చెప్తాను. నేను చెప్తే కాదనడులే. చెప్పు ఎక్కడ చేసుకోవాలనుకుంటున్నారు? సీక్రెట్‌గా గుళ్లోనా?... అందర్నీ పిలిచి ఏదైనా ఫంక్షన్ హాల్లోనా?"

ఆమె దానికి సమాధానం చెప్పకుండా...

"పెదనాన్నా! నాకో అనుమానం!" అంది.

"ఏమిటే అది?"

"ఒక అమ్మాయి ఒక అబ్బాయి గురించి తన పెద్దవాళ్లతో చెప్తే, 'ఎవరు అతను? ఏం చేస్తూ ఉంటాడు? కులం ఏమిటి? డబ్బున్నవాళ్లేనా?' లాంటి ప్రశ్నలు ఎన్నో అడుగుతారు కదా! నువ్వేమిటి? రెండు రోజుల్లో పెళ్లి చెయ్యి పెదనాన్నా అంటే, ఒక్క ప్రశ్న కూడా అడక్కుండా సరే అంటున్నావు?"

"నీవు అడిగినది నేను ఎప్పుడైనా కాదన్నానా తల్లీ. నీ సెలక్షన్ మీద నాకు ఎప్పుడూ నమ్మకం ఉందమ్మా!"

ఆమె కళ్ళు తడి అవబోయి మానేశాయి.

"అబ్బాయి ఎక్కడ ఉంటాడో చెప్పమ్మా చాలు... మిగతా విషయాలు నేను చూసుకుంటాను."

"కానీ పెళ్లి చేసుకోవడం అతనికి ఇష్టం లేదనుకుంటా!"


జగ్గారావు అయోమయంగా చూసి–

"అదేమిటమ్మా? ఇద్దరూ ప్రేమించుకోలేదా? లేదంటే అవసరం తీరాక చేసుకోనూ అంటున్నాడా?... చెప్పు! శాల్తీని లేపేద్దాం!" అన్నాడు.

"ఛాఛా... అదేమీ కాదు పెదనాన్నా. ఆ అబ్బాయి చాలా మంచివాడు. మరొక నెల రోజుల్లో మరణించబోతున్నాడు. అందుకని ఈ నెల రోజులూ స్నేహంగా ఉందామన్నాడు. చెప్తే నీకు నవ్వు వస్తుందేమో. అతన్ని పెళ్లి చేసుకొని నెల రోజులు పాటు అతనికి సేవ చేసి, ఈ ప్రపంచం నుంచి అతను ఆనందంగా నిష్క్రమించేలా చేయాలని ఉంది. ఇదంతా మీకు పిచ్చితనంలా కనబడవచ్చు. కానీ నువ్వు తప్ప నా కోరిక ఇంకెవరు తీరుస్తారు చెప్పు?"

"ఎంత గొప్ప త్యాగం చేస్తున్నావమ్మా. నీ త్యాగం చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచిపోతుంది."

"సోఫాలో నల్లులు ఉన్నాయని... కర్రతో కొడితే దెబ్బ తగిలేది నల్లికి కాదు పెదనాన్నా. సోఫాకి! మనం ఏదైనా ఒక మంచి పని చేస్తే...




దానికి కారణం చరిత్రలో నిలిచి పోవటానికి కాదు. ఆత్మసంతృప్తికి!"

జగ్గూభాయ్... కళ్ళు తడి అయ్యాయి.

"నా కళ్ళముందే హిమాలయాల కన్నా ఎత్తుకు ఎదిగి పోయావమ్మా. నిన్ను చూడటానికి తల పైకెత్తితే, మెడ నొప్పి పెడుతుంది తప్ప నీ మొహం కనబడదు. అంత ఎత్తుకి ఎదిగిపోయావు. నువ్వు కోరిన పని వెంటనే చేస్తాను. అతడి పేరు?"

"ఆనందరావు" అని చెప్పి అక్కడి నుంచి వెల్లిపోయింది జయలక్ష్మి.

ఆ తర్వాత జగ్గుభాయ్ తన ముఖ్య అను చరుడు సలీంఖాన్‌ని పిలిచాడు.




మొత్తం విషయం అంతా చెప్పి...

"ఏం చేద్దాం సలీం?" అని అడిగాడు.

"మన అమ్మాయి కోరికను నువ్వు ఎప్పుడు కాదన్నావే? నేను వద్దన్నా నువ్ దీరుస్తావ్ గంద. గన్క పెళ్లి చేసేద్దాం!"

"నిజంగా మా అమ్మాయి చాలా గొప్పది కదా సలీం! ఇంతింత గొప్ప త్యాగాలు ఈ ప్రపంచంలో ఎవరు చేస్తారయ్యా?"

"నిజమే కానీ బాస్... ఆడో నెల రోజు లుండి పోతాడు. గాతర్వాత మూణ్నెల్లకి మన మ్మాయి త్యాగం ఆమె కడుపులో గిట్ల పెరిగితే, నువ్ అల్లుడు లేని తాత అవుతావు!"

"ఆ కుర్రాడు బతుకు వీధి చివర్లో ఉన్నా డయ్యా... వాడికి మా అమ్మాయి కేవలం శుశ్రూష చేసి పంపించాలనుకుంటోంది."

"... సుస్... సుస్సు? అంటే ఏంది బాస్?"

"సుస్సు కాదయ్యా. శుశ్రూష. అంటే సమ యానికి మెడిసిన్ ఇవ్వడం, స్నానం చేయించటం మొదలైన సపర్యలు అన్నమాట."

"సుపారీలా?"


"దందాలు చేసీ చేసీ నీకు నా మాటలన్నీ అలాగే అర్థం అవుతున్నాయి సలీం! సుపారి కాదు. సపర్య. అంటే రోగి నొప్పితో విలవిల లాడుతున్నప్పుడు ఓదార్పు మాటలు చెప్పటం, ప్రేమతో వెన్నెముక మీద రాయటం, పాదాలు నొక్కటం, తలకి కొబ్బరినూనె రాయటం మొదలైన పనులు అన్నమాట!" **(సశేషం)**







## కార్టూన్ పోటీ ఫలితాలు


**నగదు బహుమతి-5,116/- , జ్ఞాపిక+ ప్రశంసాపత్రం పొందిన కార్టూన్**






**10 ప్రత్యేక బహుమతులు- నగదు బహుమతి-1,116/-, ప్రశంసాపత్రం**

















విడాకులు తీసుకుని
విడిపోయేంత వరకు సుఖంగా
సంతోషంగా జీవించండి!


నిజంగానే మీది
ఎడమచెయ్యి వాటమా?!
త్యాగరాజ సభ


"చద్దిబువ్వ" ఆర్డర్ చేసింది
మీరే కదమ్మా...?
GOMETO


సన్మానము..
హాలాహాల రావుగార్కి!!
వారి జీవితం.. ఓ
తెరిచిన పుస్తకం..
తెల్లారి లేచిందగ్గర్నుంచీ.. అన్నీ..
ఫేస్ బుక్‌లో అప్‌లోడ్
చేస్తాడని..



మామా, గూడు కట్టాలి
గుడ్లు పెట్టాలి ఎక్కడో చెప్పు?


అత్త-కోడలు
WARD4






## కార్టూన్ పోటీ ఫలితాలు


**నగదు బహుమతి-5,116/- , జ్ఞాపిక+ ప్రశంసాపత్రం పొందిన కార్టూన్**





**10 ప్రత్యేక బహుమతులు- నగదు బహుమతి-1,116/-, ప్రశంసాపత్రం**

















మా అపార్ట్‌మెంట్‌కి నీళ్ళఇబ్బంది వున్నా, అద్దె బాగా తక్కువని ఇక్కడే వుంటున్నాం గంగా. మా అమ్మావాళ్ళ అపార్ట్‌మెంట్‌కి పుష్కలంగా నీళ్ళొస్తాయి!!
స్వాతి కృష్ణ


రిటైర్‌మెంట్ అయిన తరువాత..
మా ఆయనకు ఏమీ తోచక...
ఆడవాళ్ళ మాటలు వింటూ.. కథలు
రాయడం 'హాబీ'గా మార్చుకున్నారండి!


20000 మందిదాకా ఫేస్బుక్ ఫ్రెండ్స్, ఫాలోయర్స్, బంధుమిత్రులు ఉన్నారు! చూడ్డానికి అవి తప్ప, ఎవ్వరూ రాలేదు..
ప్రసిద్ధ


ఎక్కువగా తిరగకు ... గంజాయి తాగే వెదవలు ఎక్కువైపోయారు...జాగ్రత్త...
TR బాబు


హరి


కుక్క చెయ్యి పట్టవోయ్..

# నాకు నువ్వు నీకు నేను

మోపూరు పెంచల నరసింహం, 9346393501

**"బ్రహ్మచారీ శత మర్కటః" అన్న సామెతకు పూర్తి వ్యతిరేకం మన బ్రహ్మం. ఇప్పుడు అతని వయసు 38 దాటి 39లోకి అడుగు పెట్టింది.**

**28 ఏళ్ల వయసు వరకు పుట్టినరోజు అంటే అదో పెద్ద హడావిడిగా జరిగిపోయేది. ఫ్రెండ్స్ అంతా కలిసి కేకులు కట్ చేయించి, క్యాండిల్స్ఆర్పేయించి, బాణాసంచా కాల్చి నానా హంగామా చేసి ఏ తెల్లవారుజాముకో ఇళ్లకు చేరేవారు.**

ఉద్యోగంలో చేరినప్పటి నుంచి అలాంటి హడావిడికి ఆమడ దూరంలో ఉన్నాడు బ్రహ్మం.

పుట్టినరోజునాడు ఫ్రెండ్స్ ఎంత గోలపెట్టిన ఏదో ఒక సాకు చెప్పి తప్పించుకునేవాడు. అదేమన్నా అంటే కెరీర్ ముఖ్యం అంటూ... సెలవు దొరకలేదంటూ... జీతం మిగలటం లేదంటూ వందల సాకులు చెప్తున్నాడు.

ఒక్క రూపాయి 100 రూపాయల వలే కనిపిస్తోంది అతనికి. అలా 13 ఏళ్లు దాటేసి అన్ని ఖర్చులు మూటగట్టి అటక మీద పెట్టి బ్యాంకు బ్యాలెన్స్‌తో పాటుగా ఒక్కొక్క మెట్టు ఉద్యోగంలో ఎక్కుతూ ఇయర్లీ ఇన్‌కమ్ 24 లక్షలు చేరే సరికి బ్రహ్మనికి 39 ఏళ్లు వచ్చేసాయి.

ముదురు బెండకాయ అంటూ మొదలైన అవమానాలు చాంతాడును చుట్ట చుట్టు కొని తలక్రింద పెట్టుకొని నిద్రపోయేవాడు.

కానీ ఈ మధ్య ఎందుకో ఆ చుట్ట తల క్రింద మెత్తగా లేక ఒత్తుకుని తలనొప్పి ఎక్కువైనట్లు అనిపిస్తోంది.

ఆఫీస్ నుంచి ఊసురోమంటూ ఇంటికి వచ్చేసరికి... కారు స్టీరింగ్‌కు సీటుకు మధ్య ఇరుక్కున్న పొట్ట మహాప్రభో అంటూ కేక పెడుతోంది.

సొంతూరులో అమ్మా నాన్న దగ్గరకెళ్ళి కాసింత ఓదార్పు పొందుదామా... అంటే నాన్న ఎద్దుల్ని అదిలించే ముల్లు గర్ర చేతబట్టి నీకన్నా ఆ ముసలి బర్రె మేలు రా...ఇప్పటికీ పది ఈతలు ఈనింది. వెధవా! ఈ వంశం నిలబెట్టే ఆలోచన నీకు లేదు... కాళ్ళ చెప్పులు అరిగేలా 40 సంబంధాలు తెచ్చాను. ఆడపిల్ల కోసం కూడా నేను అలా సంబంధాలు వెతికిన పాపాన పోలేదు. ఎంతసేపు ఆ సుబ్బారావుకి నెలకి 90,000 ఆ వెంకట్రావుకి నెలకి 1,50,000 అని చెప్పి... ఇంటిదాకా వచ్చినా అన్ని సంబంధాలు పోగొట్టావు. మీ అమ్మ నేను రేపో, మాపో అన్నట్టుగా ఉన్నాం. నువ్వు ఎప్పుడు పెళ్లి చేసుకుని చస్తావు. అంటూ ఒకటే గోల.

'ఒరేయ్ నాయన! తుమ్మెద రెక్కల్లా నల్లగా ఉన్న ఆ తలకట్టు రోజురోజుకీ బాగా తోమి బోర్లించిన సత్తు గిన్నెలా మారిపోతుందే మోరా... నాకు భయంగా ఉంది. ఇకనైనా ఆ కంప్యూటర్లో నీకు తగిన పిల్లని వెతికి పెళ్లి చేసుకోరా...' అంటూ అమ్మ బాధ.

బ్రహ్మం ఆలోచనలు ఎడతెగడం లేదు.

రాత్రంతా నిద్ర మేలుకొని క్లైంట్స్‌తో మాట్లాడి ఏ మూడు గంటలకో నిద్రలోకి జారుకున్నాడు బ్రహ్మం.

✦✦✦

మేనత్త కూతురు రాగిణి ఆకుపచ్చ రంగు పట్టు చీర కట్టుకుని ఇద్దరు పిల్లల్ని తీసుకుని కారులోంచి దిగింది.

తనకంటే మూడేళ్లు చిన్నది.

ఒకప్పుడు 'బ్రహ్మం బావా!' అంటూ... ఎంతో ఇష్టంగా తన చుట్టూ తిరిగేది.


వాళ్ళింట్లో ఏం వండినా బాక్స్‌లో పెట్టుకుని వచ్చి మరీ తనకు ఇచ్చేది. పెద్ద వాళ్లతో పెళ్లి మాటలు ప్రస్తావన వచ్చినప్పుడల్లా కట్న కానుకలు అంతగా ఇచ్చుకోలేరని చెప్తే బాగుండదని... సాఫ్ట్వేర్ ఉద్యోగం కొట్టాకే పెళ్లి అని బ్రహ్మం సాకులు చెప్పి తప్పించుకున్నాడు.

నిజానికి రాగిణి ఇంట్లో తిరుగుతున్నా చాలు... .లక్ష్మీ కళ ఉట్టి పడుతుండేది.

బ్రహ్మం కాళ్లకు పారాణి అద్దుతున్న తల్లి "ఇదేనా రావడం రాగిణీ? మీ వారు ఎప్పుడొస్తారు?" అంటూ.. ఇంట్లోకి ఆహ్వానించింది.

"అవునత్తా! వారికట్టే సెలవులు లేవు. స్కూల్లో ఏమో ఎగ్జామ్స్ అంటూ పిల్లల్ని నాతో పంపించారు." అంది.

బ్రహ్మం రాగిణిని చూసి "నువ్వు అప్పటి కంటే ఇప్పుడే చాలా బాగున్నావే! మరదలా...



అన్నాడు.

"ఛీ...పో...బావా! అంది సిగ్గుతో.

బ్రహ్మం పెళ్లి తంతు మొదలైంది .

బామ్మర్ది కాళ్లు కడిగి పెళ్లి మండపంలోకి బ్రహ్మానికి ఆహ్వానం పలికారు.

ఓ నలుగురు మగాళ్లు అందంగా అలంకరించిన బుట్టలో పెండ్లి కుమార్తెను తీసుకుని రావడానికి ప్రయత్నించడం బ్రహ్మం చూస్తూనే ఉన్నాడు.

వాళ్ల వల్ల కాలేదు.

వాళ్ళు అమ్మాయి మేనమామలనుకుంటా. పది నిమిషాల్లో ట్రాలీ బండిలో బుట్టతో సహా పెండ్లి కుమార్తెను ఈడ్చుకొచ్చారు. 500 లీటర్ల వాటర్ ట్యాంకుకు పట్టుచీర కట్టి కూర్చోబెట్టినట్టుంది బ్రహ్మానికి.

తల నిండా పూలు పెట్టి పూలజడ అల్లినా, అది విగ్గో, ఒరిజినలో...ఎలా తెలుస్తుందబ్బా! అంటూ....తన బట్ట తలను సవరించుకున్నాడు.

పూజారి చేతిలో జీలకర్ర బెల్లం పెట్టీ పెండ్లి కుమార్తె తల మీద పెట్టమంటూ తన చేతిలో ఉంచాడు.

జీలకర్ర బెల్లంతో పాటు విగ్గు కూడా పైకి లేచింది.

ఇప్పుడేం చేయగలం?! అని బ్రహ్మం నిట్టూరుస్తుండగా... తన బట్టతల మించి బెల్లం జీలకర్ర జారి నోట్లోకి వచ్చింది.

ఎవరూ చూడకుండా తన చేత్తో తనే నెత్తి మీద పెట్టుకున్నాడు. సరిగ్గా పదేళ్ల క్రితం తన పెళ్లిచూపుల్లో చూసిన వధువు శైలజ అందంగా నాజూగ్గా ఉండేది. గవర్నమెంట్ ఆఫీసులో టైపిస్టు. కానీ చెప్పలేనంత బాధ్యతల లిస్టు.


ఆ బాధ్యతలన్నీ తనమీద ఎక్కడ పడతాయో అని శైలజ సంబంధం వదులుకున్నాడు బ్రహ్మం.

ఇదిగో ఇలా ఇంట్లో వాళ్ళ పోరుపడలేక మ్యాట్రిమోనీస్‌లో సెర్చ్ చేయగా...

ఆ శైలజ...ఈ శైలజలా అవతారం ఎత్తినట్లుంది. బహుశా మన కోసమే పుట్టినట్లుంది కాబోలు అనుకున్నాడు బ్రహ్మం.

అరుంధతి నక్షత్రం చూపిస్తుండగా...

శైలజ పట్టుదప్పి బ్రహ్మం మీద పడింది.



కారు డ్రైవింగ్‌లో అడ్డంగా ఉన్న బ్రహ్మం బాన పొట్ట ఈ రోజు ఆమెను రక్షించింది.

రాగిణి కిసుక్కున నవ్వి- "బావా!ఈ ఫోజు చాలా బాగుంది." అంటూ తన సెల్ఫోన్లో బంధించింది.

రాగిణీ నవ్వుకి చుట్టుపక్కలంతా చూసుకుని... పక్క మీది నుంచి దిగ్గున లేచి కూర్చున్నాడు బ్రహ్మం.

అంటే ఇదంతా కలనా?... ఫోను మోగుతున్న పట్టించుకోకుండా... మ్యాట్రిమోనియస్‌లో పెండ్లి సంబంధాలు వెతకడం ఆరంభించాడు.

అప్పటి శైలజ బాధ్యతలన్నీ తీరినట్లుగా రిలాక్స్‌గా ఉన్న ఫోటో పలకరించింది.

మనిషి కలలో ఉన్నంత లావుగా లేకపోయినా కొంచెం వయసుతో పాటు శరీరం కూడా పెరిగింది.

ఫోన్ చేస్తే పోలా... అనుకుంటూ డయల్ చేయబోయే లోపే...

శైలజ మేనమామనంటూ తనకే ఫోన్ వచ్చింది.




**ఇప్పటికీ ఆ పాలుపోసే వాడిక మనిషి ముఖవీ గుర్తొస్తే నాకు నవ్వొస్తుంది. ఆ రోజు పొద్దున్నే పాలు పోయడానికి అతను తలుపు కొట్టగానే గిన్నెతో వెళ్ళి తలుపు తీసి పాలు పోయించుకున్నా మా అమ్మ వాడితో "చూడబాయ్! రేపట్నుంచి పక్కవీధి నాలుగో ఇంటిలో మా 'పిల్లికూన' వాళ్ళకు కూడా పాలు పొయ్యమ్మ! నువ్వు నీళ్ళూ అవి కలపకుండా బాగా పోస్తావని నన్ను చెప్పమన్నారు!" అంది.**

అతగాడికి 'పిల్లికూన'కు రోజూ పాలు పోయడం ఏమిటో అర్థం కాక అయోమయంగా పెట్టిన మొహం చూస్తే పడీ పడీ నవ్వొచ్చింది...

కానీ మా అమ్మ మాటలకు ఎవరికైనా ఆ అయోమయమే కలుగుతుంది మరి! ఆ పక్క వీధిలో వుండే మా అమ్మ స్నేహితురాలి ముద్దుపేరు 'పిల్లికూన.' మా అమ్మ, తను చిన్నప్పట్నుంచీ ఒకే బడిలో చదువుకున్నారు. ఆవిడ అసలుపేరు అనసూయమ్మ అనో ఏదో ఉంది గానీ వీళ్ళదరికీ చిన్నప్పట్నుంచీ ఆమెను 'పిల్లికూన' అని వ్యవహరించడమే అలవాటు.

పిల్లికూన అంటే ఎవరో మా అమ్మవాళ్ళకు తెలుస్తుందిగానీ ఆ పాలవాడికి గానీ, మనకు గానీ ఎలా తెలుస్తుంది చెప్పండి!

క్రితంసారి ఇంటిపేర్లు, కలంపేర్లు గురించి చెప్పుకుంటున్నప్పుడే ఈ ముద్దుపేర్లు ఇప్పటి పరిభాషలలో 'నిక్‌నేమ్స్' గురించి గుర్తొచ్చింది.

అందరికీ ముద్దుపేర్లు, నిక్‌నేమ్స్ వుండాలన్న నియమమేది లేదు గానీ, అలానే బంధుమిత్రులలోగా వ్యవహరింపబడే వాళ్ళ సంఖ్య తక్కువేమీ కాదు.

ఓ రోజు మా చెల్లెలికి తోడుగా వాళ్ళ ఫ్రెండింటికి వెళ్ళాం.




ఆ ఫ్రెండ్ అమ్మగారు తలుపుతీసి, మమ్మల్ని కూర్చోబెట్టి "పప్పీ! ఇలారా! ఇలారా!! ఎవరొచ్చారో చూడు!" అంటూ కేక వేసింది.

పప్పీ అంటే వాళ్ళ కుక్కపిల్లను ముద్దుగా పిలుస్తోంది అనుకున్నాగానీ లోపల్నుంచి మా చెల్లెలు స్నేహితురాలే వచ్చింది.

అసలుపేరను హ్రస్వీకరించి 'పద్మలత'నో 'పద్మవతి'నో 'పద్దూ' అనీ, ఏ 'మాణిక్యాంబ'నో 'మణీ' అనో సుబ్బారావుని 'సుబ్బి'గాడనీ, వెంకట్రావుని 'వెంకి' గాడనీ పిలవడం వేరు. ఇలా పప్పీ, టైగర్, స్నూపీ అని కుక్కపిల్లలకు పెట్టే పేర్లు పెట్టి మనుషులను పిలుచుకోవడం వేరు కదా!

స్కూల్లో మాస్టర్లకు నికేనేమ్స్ పెట్టడం పిల్లలకు అలవాటే! 'వంకాయల మాస్టారు' గారని విశాఖలో ఓ ప్రసిద్ధి చెందిన ఉపాధ్యాయులుండేవారు. ఓ తెలుగు మాస్టార్ని ' ముక్కుపొడుం మాస్టారు' అనేవారు. ఆఫీసుల్లో బాస్‌లకు కూడా 'యములోడు' అనో 'మన సింహం గారు' అనో వ్యవహరించే ఉద్యోగులుంటారు. కొందరికి ముద్దుపేర్లూ, నిక్‌నేమ్‌లూ అలవాటై పోయి, వారిని అసలుపేరుతో పిలిచినా ఎవరో అన్నట్లే చూస్తారు.

నిజానికి చంటిపిల్లలకు పేరు పెట్టక ముందు (ఒకప్పుడు మూడోనెల వచ్చేవరకూ నామకరణ మహోత్సవం జరిగేది కాదు మరి!) ముద్దుపేరుతో పిలుచుకోవడం అలవాటే!

పండు గాడనో, బబ్లూగాడనో, బంటి అనో, బంగారం అనో, చిట్టి అనో, బాపు, ముళ్ళపూడిల సృష్టితో వచ్చిన 'బుడుగు' అనో...లేదా బుజ్జాయి గారితో ప్రసిద్ధమైన 'డుంబు' అనో పిలుస్తూ వ్యవహరించడం జరుగుతూనే వుంటుంది. నిజానికి పెద్దయ్యాక అవి మరుగున పడిపోతాయి కానీ కొందరి విషయంలో మాత్రం అవే స్థిరమైపోతాయి.

మా ఏడాదిన్నర మనుమడికి 'జున్ను' అని ముద్దు పేరు. కానీ నేను 'అధర్వ్' అని పిలిస్తేనే స్పందిస్తాడు. వాళ్ళ అమ్మా నాన్న 'జున్నూ' అనేస్తున్న సరే!

పిల్లలకే కాదు పెంపుడు జంతువులకూ పేర్లు పెట్టుకోవడం వాటిని ఆ పేర పిలుచుకోవడం సహజమే కానీ...

# దీపావళి నవ్వులు!

ఏది మనిషి పేరో ఏది జంతువు పేరో తెలుసుకోలేని సంస్కృతి పెరిగిపోతోంది.

కుక్కనైనా–అదీ ఇదీ అంటే అమెరికన్లు అసలొప్పుకోరు. అమెరికన్ ప్రెసిడెంట్ అయిన జార్జ్.వి.బుష్ తన కుక్కకు 'ఇండియా' అని పేరు పెట్టాడని 2004లో కేరళలో పెద్ద దుమారమే చెలరేగింది.

కానీ వైట్ హౌస్ పిల్లికి బేస్‌బాల్ ఆటగాడైన రూబిన్ సియారాకి వున్న 'ఇ.ఇ.ఇండియో' అనే ముద్దు పేరును ఆ క్రీడను అభిమానించుతూ వచ్చిన బుష్ తన పిల్లికి పెట్టి ఇండియో అని పిలుచుకున్నాడే గానీ భారతదేశాన్ని కించ పరిచే ఉద్దేశం ఏ కోశానా లేదని సంజాయిషీ యిచ్చుకుంది కూడాను.

ముద్దుపేరు ఎగతాళి నామం, పరిహాస నామంగా తోచడం కద్దే మరి!

అంచేత ముద్దుపేర్లు కూడా ఒక్కోసారి ఇబ్బంది కలిగించవచ్చు.

చిన్నప్పట్నుంచీ మనకు చిర పరిచితుడైన స్నేహితుడో, స్నేహితురాలో అప్పుడు మనం పిలుచుకునే పేరుతో... వారు పెద్దయ్యి ఓ స్థాయిలో, అంతస్థులో సమాజంలో స్థిరపడి నప్పుడు వారికి ఆ పేరును గుర్తుచేస్తే ఆనందించేవారి కన్నా అసహనంతో ఉగ్రులై ఊగిపోయేవారే ఉండవచ్చని జాగ్రత్తపడాలి మరి!


నందూ అనో, చందూ అనో, రుక్కు అనో, సరూ అనో, ఆ బాల్యస్నేహిత మాధుర్యపు చనువుతో పిలవాలనీ, అలాంటి ఆత్మీయత కావాలనీ అభిలషించే సంస్కారవంతులూ వుంటారు.


తొంభై ఏళ్ళు వచ్చినా– ఒరే! విస్సిగా అని పిలిపించుకోవాలని తపనపడే విశ్వనాథంలూ వుంటారు.


మనను ముద్దుపేరుతో పిలిచి ఆత్మీయత కురిపించే స్నేహసుగంధాలను అలదుకోగల సంస్కారం మనం నిలపెట్టుకోవడం గొప్ప!

ఏరా, ఒరేయ్, ఒసేయ్ లాంటి పిలుపులకు నోచుకోవడం ఓ జీవనధన్యతేననిపిస్తుంది.

అలా మనల్ని పిలవగగలిగే వారు ఎందరుంటారు? అదీ సంగతి!!






## స్మైల్ స్టార్స్


మన తెలుగు కార్టూనిస్టుల వైభవాన్ని
పరిచయం చేస్తున్న శీర్షిక! 17


# రామ్ ప్రసాద్ (సెల్ఫీ)


కీర్తిశేషులు శ్రీరత్నయ్య, శ్రీమతి వనజాక్షమ్మ పుణ్యదంపతులు నా తల్లి తండ్రులు. మా అన్నగారు కీ.శే. నాగేశ్వరరావు. నేను పుట్టింది 1954. చిన్నతనంలో బొమ్మలు గీయడం ఇష్టం. ప్రఖ్యాత కార్టూనిస్ట్ శ్రీ జయదేవ్ బాబుగారు నాకు గురుతుల్యులు. వారి సహకారం ఎంతో విలువైనది. తొలిరోజుల్లో నా సందేహాలకు వారు ఎంతో ఓపికగా పోస్ట్ కార్డులలో, ఇన్లాండ్ లెటర్‌లలో జవాబు వ్రాసేవారు.


1983 నుంచి కార్టూన్లు గీస్తున్నాను. నా తొలి కార్టూను ఆంధ్రపత్రికలో వచ్చింది. రెండవ కార్టూన్ విజయ మాసపత్రికలో వచ్చింది. తరువాత విజయ, ఆంధ్రప్రభ,ఆంధ్రజ్యోతి, స్వాతి వీక్లీ, మంత్లీ, జ్యోతి మంత్లీ, యువతో పాటు అన్ని తెలుగువార, పక్ష, మాస పత్రికలలో నా కార్టూన్లు ప్రచురింపబడ్డాయి. న్యూస్ టైం, హిందూ, ఆంధ్రజ్యోతి, వార్త, ఈనాడు, పున్నమి మంత్లీ (నెల్లూరు), ఆశాజ్యోతి(నెల్లూరు)దినపత్రికలలో నా కార్టూన్లు వచ్చాయి. వెబ్ మ్యాగజైన్లు- గోతెలుగు.కామ్, ఇండియాబెల్స్.కామ్, 64కళలు.కామ్, ఫారోస్ మాగజైన్(ఈజిప్ట్) నా కార్టూన్లు చోటు చేసుకున్నాయి. కన్నడ భాష పత్రికలలో కూడా నా కార్టూన్లు ప్రచురింపబడ్డాయి. 2004 సం.లో చైనా, లేన్గ్.ము ఇంటర్నేషనల్ వారు నిర్వహించిన పోటీలో ప్రైజ్, వారి కేటలాగ్‌లో నా కార్టూన్, అలాగే 2004 లో పోర్చుగల్‌లో నిర్వహించిన పోటీలో కేటలాగ్‌లో నా కార్టూన్ ప్రచురించారు. 2005లో ఇండియన్ సెట్రియాటిక్ అసోసియేషన్ ఏ.పీ. చాప్టర్ వారు నిర్వహించిన పోటీలో నా కార్టూనుకు బహుమతి పొందాను. కార్టూన్ ఉత్సవ్ - 2012 పాలుపంచుకున్నాను. ఇప్పటి వరకు 3500 పైచిలుకు కార్టూన్లు గీసాను.


2013,2015 సంవత్సరాలలో హాస్యానందం నిర్వహించిన తలిశెట్టి రామారావు, పోటీలో బహుమతులు. మళ్ళ జగన్నాథం మెమోరియల్ ట్రస్ట్, విశాఖపట్నం, 2014లో కార్టూన్ వాచ్ మాసపత్రిక, ఛత్తీస్‌గడ్ వారు నిర్వహించిన పోటీలలో బహుమతులు, బాపురమణ పురస్కారం-2016. నా కార్టూన్లను ప్రోత్సహించిన గురువులకు,మిత్రులకు,పత్రికా సంపాదకులకు పెద్దలకు అందరికీ నా ధన్యవాదాలు. నాకు ఈ అవకాశం ఇచ్చిన హాస్యానందం రాముగారిక నా ధన్యవాదాలు.

















మా గజంకు
సుస్తీగా వుంది...
వైద్యం చేయండి సారూ...!!


ఏమిటో... కాకరపువ్వొత్తి పేలిందా... వారం రోజులు
సెలవు కావాలా... వేళాకోళంగా వుందా...!!
నిజం సార్!!
మేనేజర్



పక్కింటి వాళ్ళబ్బాయికి స్కూల్లో
అన్నిటా ఫస్టు ర్యాంకులే
వస్తున్నాయండీ...!!
పాపం! వాళ్ళింట్లో
T.V. లేదు కదా...
ఒకటి కొనిద్దాం!!


మీ హాబీ ఏమిటి?!
సెల్ ఫోన్లో
మాట్లాడటం
సార్!!
ఇంటర్వ్యూ


ఏదడిగినా తీపి జ్ఞాపకాలు
వస్తున్నాయంటారు... డాక్టర్..!!
ఆ 'తీపే' షుగర్
పెరగడానికి కారణం!!!


...ముందు చూపు
చాలా అవసరం...
గ్రామంబలం


BUS STOP
వీడు నా కొలీగ్... మహానుభావుడు కుడు లే...
లంచం పుచ్చుకుంటూ పట్టుబడ్డాడు...
లంచం ఇచ్చి బయట పడ్డాడు


బయట అయిదు రూపాయలని బోర్డు చూసి...
వచ్చా... నన్నొదిలి వేయండి సారూ...!!
టెస్టులు
డాక్టర్



# సినిమా తీద్దామా?

## సీన్ సీన్‌కో రైటర్!

గొలుసు సీరియల్

**ఈ నెల రచయితలు: మాలతీ ప్రకాష్ ✦ మధుగీతిక ✦ రావిరేల మహాలక్ష్మి**

### ఏడవ సీన్–మాలతీ ప్రకాష్

**(గత సంచిక తరువాయి)**

**ఎంతైనా వయసులో పెద్దవారు కదా... ఆయన మాట కాదనలేక ఒప్పుకున్నానమ్మా!" అంటూ స్వాతిముత్యం సినిమాలో కమల్‌హాసన్ని మించి అమాయకత్వం నటిస్తూ... మొత్తం భారమంతా శేషాచలం మీదకు నెట్టేసి సైలెంట్ అయిపోయాడు మహేష్.**

మరునిమిషం భూమి దద్దరిల్లేలా అడుగుల శబ్దం వినపడి, మెల్లగా తలెత్తి చూసేప్పటికి శేషాచలం ఫ్లాట్ వైపు అడుగులు వేస్తూ కనిపించింది చాముండేశ్వరి.

### ఎనిమిదవ సీన్–మధుగీతిక

"ఆ శేషాచలం ఇయ్యాల నా సేతిలో అయిపోనాడు. ఇందుకేనా ఈ మధ్య టీవీ పిచ్చి మాబాగా ఎక్కినాది పెద్దాయనకి. చిన్నపిల్లోడికి నాలుగు మంచి మాటలు జెప్పి ఎదిగేలా సూడడం మానేసి... గదేదో ఓటీటీ సినిమాలో హీరో యేషం ఇస్తనని రెచ్చగొడతాడా? అసలెన్ని దినాల సంది నడుస్తుందో ఈ యవ్వారం, తేలుత్తా..." అనుకుంటూ ఆగ్రహావేశాలతో అడుగులు వేస్తుంది చాముండేశ్వరి.

✦✦✦

పాట షూట్ గురించి చెప్పగానే మహేష్ మూర్ఛిల్లాడు, ఆ భయంకర్ సుయోధనరావుదేమో ఓవరాక్షన్, ప్రతిభేమో ఇంట్లో తెలియనివ్వద్దని ఫిటింగ్ పెట్టింది. కాంతాన్ని ఒప్పిద్దామంటే ధైర్యం చాలట్లా. ఏంటో అన్నీ ఇలా బెడిసికొడుతున్నాయి అనుకుని తల పట్టుక్కూర్చున్నాడు శేషాచలం.

'రేపటిదాకా ఎందుకు ఇప్పుడు దీన్ని ఉబ్బేస్తే ఏమైనా వర్కౌట్ అవుతుందేమో తెలిసిపోతుంది కదా!...' అనుకుంటూ ప్రణాళిక రచించ డానికి తలపైకెత్తి కుడివైపుకు తిప్పి అపర మేధావిలా శూన్యంలోకి చూస్తూ దీర్ఘాలోచనలో పడిపోయాడు.

"ఏంటండీ! అంతలా ఆలోచిస్తున్నారు?" అని కాంతం ఆయన్ని ఒక్క ఊపు ఊపినట్టు కుదిపేసరికి, దెబ్బకి ఈ లోకంలోకి వచ్చి...

వెంటనే తేరుకుని కాంతాన్ని కాకాపట్టే కార్యక్రమం మొదలెట్టేసాడు మన రచయిత కమ్ డైరెక్టర్.

"ఏం లేదే! ఎంతయినా మీ ఆడాళ్ళు గ్రేటే కాంతం!"

"అబ్బో... ఇంత సడెన్‌గా మా ఆడాళ్ళు గ్రేట్ అని ఎందుకనిపించిందో తమరికి?" అని కనుబొమ్మలు పైకెత్తి ఆశ్చర్యంగా, కూతుహలంగా చూస్తూ కొంచెం వెటకారంగా అడిగింది.

"మేము ఊళ్లు తిరిగి అన్ని విషయాలు తెలుసుకుంటే మీరు ఇంట్లోనే ఉండీ, మీ స్పెషల్ మీటింగ్ స్పాట్స్‌లో ఇరుగు పొరుగు విషయాలే కాకుండా ప్రపంచంలో జరిగే వింతలన్నీ నమిలి మింగేస్తున్నారు... కాచి వడబోస్తున్నారు.... ఏదేమైనా మేం మీ ముందు పిపీలకలం. మీరు లేకపోతే మా బతుకు అడవి కాచిన వెన్నెల, సహారా ఎడారిలో అడుక్కుతినే బికారీలం అయిపోతాం. మీరు మా జీవితాల్లోకి రాకపోతే ఉప్పు లేని కూరలా... పోపు వేయని ఉప్మాలా... చట్నీ లేని అట్టులా... పరిమళం లేని పువ్వులా మిగిలిపోయేవాళ్ళం...

మేం మీ ప్రేమ దాసులం, బానిసలం... ఇంటికి దీపం ఇల్లాలే కదా! గృహలక్ష్మి గృహే గృహే అని ఊరికే అన్నారుటే. ఇన్నేళ్ల మన అనుబంధం ఫెవికాల్‌లా ఎంత గట్టిపడింది కదూ! నీ నుండి పొందిన

**ఫ్లాష్‌బ్యాక్–** శేషాచలం పదవీ విరమణ చేశాక, వచ్చిన డబ్బులలో మిగిలిన ఓ లక్ష రూపాయతో తన చుట్టూ ఉన్న వాళ్ళని వాడుకుని ఒక చిన్న ఓటీటీ సినిమా తియ్యాలన్న ఉద్దేశంతో పరిచయస్థులను వాడుకునే క్రమంలో...

ప్రేమానురాగాలు మాటల్లో చెప్పలేనే... ఆ భావాలను ఒక రచయిత రాసేసాడు... "కొండకోన పాలైనా సీతమ్మ మదిలోన కోపమేల రాలేదు రామయ్యపైన" పాటలో కన్నుకాచే రెప్ప నీవే.. ఆకలైన వేళ అమ్మ లాలింపువే... కన్ను చెమ్మగిల్లు వేళ చెల్లెమ్మవే...

అబ్బా! ఏం రాసాడే!... మూడు ముక్కల్లో మీ గొప్పతనాన్ని మీరు ఐఫిల్ టవర్ ఎక్కకున్నా అంత ఎత్తులో మీరు నిలబడగలిగే సత్తానిచ్చిన పాట" అని ఇంకా ఏదో చెప్తుండగా, కాంతం మధ్యలో దూరి...

"ఆఁ... ఆగండాగండి, అసలు ఇవన్నీ మీ మాటలేనా లేకపోతే సినిమాలో డైలాగులు తెచ్చి నా ముందర ప్రదర్శిస్తున్నారా?" అంది ఆశ్చర్యాన్ని కంటిన్యూ చేసి దౌటానుమానం వ్యక్తం చేస్తూ.

"అదేం కాదు లేవే... నిజంగానే చెప్తున్నాను!" అంటూ కాస్త సెంటిమెంట్ పండించే ప్రయత్నం చేశాడు.


కాంతం ఇంకా అనుమానంగానే చూస్తుంది ఇంకా ఏం చెప్తాడా అని...

"ఎప్పుడూ ఆఫీసు పనులూ, మీటింగులంటూ నీకు ఇంటి పనుల్లో కూడా సాయం చేసేవాణ్ణి కాదు. అన్నీ ఒంటిచేయి మీద నెట్టుకొచ్చావ్. నువ్వు నా పాలిటి దేవతవి."

"చాల్చాల్లెండి సంబడం, మీ కబుర్లు వింటూ కూర్చుంటే ఈ పూట వంట అయినట్టే" అంటూ భోజనం సిద్ధం చేయడానికని సోఫాలోంచి పైకి లేస్తుంటే ఆమె చేయి పట్టి ఆపుతూ...

"కాంతం..." అని ప్రేమంతా పిలుపులో నింపేసి భార్యవైపు చూస్తూ అన్నాడు శేషాచలం.

"నీకు గుర్తుందా! మన పెళ్లైన కొత్తలో..." అంటూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసే ప్రయత్నంలో ఉండగా... సరిగ్గా అప్పుడే తలుపు దబా దబా కొట్టిన చప్పుడయింది.



'పానకంలో పుడకలా ఈ వేళప్పుడు ఎవ రబ్బా!' అని మొహం చిట్లించుకుంటూ తలుపు వైపు చూసాడు.

"కాలనీ డైనోసార్ మనింటికి వచ్చిందేం టండీ! అసలే ఆవిడ నోటికి తగులుకున్న వారు బాగుపడినట్టు కాలనీ చరిత్రలోనే లేదు. కొంప దీసి ఉదయం మహేష్ కళ్లు తిరిగిపడిపోయిన విషయం, సినిమాలో నటించే విషయం చెప్పే సాడా ఏంటి ఆ పిల్లాడు. వంద కాదు వెయ్యి చదువుతుంది ఇప్పుడావిడ. కర్ణ కఠోరమైన ఆమె పదజాలాన్ని విని తట్టుకుని బతికినోడు లేడు."

ఇహ చూడండి శేషాచలానికి కాలూ చేయీ ఆడడం లేదు.

"నువ్వు భయపడి నన్ను భయపెట్టకే" వణు కుతూ మొహంలో రంగులు మారుతుండగా బిక్కమొహమేసుకుని అన్నాడు శేషాచలం.

## తొమ్మిదవ సీన్–
## రావిరేల మహాలక్ష్మి

ఇప్పటిదాకా తనను అందలమెక్కించి, ఆకాశాన నిలిపి పొగుడుతూ... పొంగుతున్న వయస్సు కాలంనాటి ముచ్చట్లు అన్ని గుర్తు కొచ్చేటట్లు, తనను ప్రేమ లోకంలోకి తీసుకు వెళ్లిన శేషాచలం... 'దర్శకేంద్రుడు రాఘ వేంద్రరావు' లా విశ్వరూపంతో ఆకాశమంత కనిపించాడు కాంతానికి.

ఏదో! పాపిట నేరిసి... పల్లదనం తగ్గింది కానీ... పొంగి పొరలే వయసులో ఉన్నప్పుడు తన అందానికి బంధం వేసే మన్మధుడికి ఏ మాత్రం తీసిపోయేవాడు కాదు తన శేషా చలం. ఇప్పటికీ... అరమగ్గిన పండ్లతోటలా ఉండే తన పక్కన వయోభారంతో నడుము కొద్దిగా వంగినా, ఠీవిగా కనిపించే శేషాచలం వైపు ప్రేమగా చూస్తూ... ఊహల స్వర్గంలో విహరిస్తున్న కాంతం వైపు పొడుంకాయ (నస్యం డబ్బా–కొంతమంది అలవాటుగా పీల్చే పొగాకు పొడి) విసిరేస్తూ ...

"ఇది నా పొగడ్తలకు పొంగిపోయి, పెళ్లి అయిన కొత్త రోజుల్లోకి వెళ్లిపోయినట్టుంది. బయట ఆ చాముండేశ్వరి ఇంకాసేపు ఉంటే తలుపులు బద్దలు కొట్టినా కొడుతుంది." అనుకుంటూ...

"కాంత......ఓ కాంత....." అని గావు కేక పెట్టాడు శేషాచలం.

పొడుంకాయ తగలాల్సిన చోటే తగిలింది కాంతానికి.

సిగ్గుతో మెలికలు తిరిగిపోతూ ...


"పోదురు...చిలిపి... మీకు మరి సరసాలు ఎక్కువైపోతున్నాయి!" అన్నది.


"ఓసి నీ సిగ్గు చిమడ...

"అయ్యో! బయట డైనోసార్... లోపల మైనే ప్యార్.... ఇలా ఇరుక్కున్నానేమిటిరా దేవుడా! అది తలుపులు బద్దలు కొట్టేదాకా, ఇది మోహ పరవశంలోనుంచి బయటికి వచ్చేలా లేదు... ప్రేమావేశ పతాక సన్నివేశంలో ఉన్నట్టుంది... దీనికి ఆగ్రహం వచ్చినా పట్టలేము, అను గ్రహం వచ్చినా పట్టలేము. దగ్గరికి వెళితే మరీ ప్రమాదమే... హా....హతవిధీ... ఇటువంటి సన్నివేశం ఏ దర్శకునికి రాకూడదు స్వామి!" అనుకుంటూ...గ్లాసులో నీళ్ళు తీసుకువచ్చి ... ముఖం మీద పడేలా ఘాట్టిగా విసిరాడు శేషాచలం.

వేడి నిట్టూర్పులతో, అర మోడ్పు కన్నులతో, పుష్పక విమానంలో విహరిస్తున్న కాంతం చల్లటి నీళ్లు ఒక్కసారి ముఖాన చల్లగా తగల గానే తలవిదిలించి భయమో... కోపమో... ఆత్రుతో...తెలియని వింత భావాలతో తనవైపే చూస్తున్న శేషాచలాన్ని చూడగానే... అయో మయంతో–

"ఏమిటండి! నీళ్లు అంత గట్టిగా కొట్టారు. నేనేమైనా మొద్దు నిద్ర పోతున్నానను



కున్నారా?!" అంటూ ఎదురుదాడికి దిగింది.

"హమ్మయ్య! మళ్ళీ ఇది పాత కాంతంగా మారిపోయింది." అనుకొనే లోపు...

తలుపు పగిలేలా ధడ ధడ శబ్దం.

"ఆ చాముండేశ్వరికి నువ్వే ఏదో ఒకటి చెప్పి పంపించేసేయ్! మీ ఆడవాళ్ళ మధ్య నేను ఎందుకు చెప్పు! నువ్వు మన కమ్యూనిటీలో ఎన్నో గొడవలు చాకచక్యంగా తీర్చావు కదా! ఎదురు ప్లాటు సునీత విగ్గు పట్టుకొని, పక్క ప్లాటు పద్మజ తన కట్టుడు పండ్లు పట పటా నూరుతూ, లాగబోతే... అదే సమయంలో లేడీ చాణుక్యుడిలా నువ్వు బట్టల మూట భాస్కర్‌రావుని పిలిచి చీరలు చూపించగానే వాళ్ళు సైలెంట్ అయిపోయారు. లేకపోతే విగ్గు లేని ఆమె ముఖం, పళ్ళు ఊడిన పద్మ ముఖం చూడలేక ఆమె భర్తలు ఏమైపోయే వాళ్ళు పాపం!" అంటూ కాంతం చేసిన సాహసాలు అన్నింటిని ఆమెకు గుర్తు చేసి...

'తాలిబన్ మీదికి పంపించే వీర సైనికుడిలా' చాముండేశ్వరి మీదికి కాంతాన్ని గురి పెట్టి వదిలాడు శేషాచలం.

కొప్పులో ఉన్న సవరం గట్టిగా ఊగేలా ఒక్కసారి తల విదిలించి, అప్పడాల కర్ర చేతిలో పట్టుకొని...

'థడేల్' మని తలుపు తీసి... ఊపిరి గట్టిగా పీల్చి వదులుతూ...

కుడి చేతిలో లాటిని ఎడమ చేతిలో కొట్టుకుంటూ, చిత్విలాసంగా ఖైదీని చూస్తున్న ఆడ పోలీసులా ఫోజు పెట్టి... వాకిలి ముందు నిలబడింది సూర్యకాంతం.

"ఏమ్మో..... యాడ నీ పెనిమిటి?... సదుంకునే పోరగాన్ని సెడగొట్టి, సినీమా ఏశాలేపిస్తానని సెపతాండంట మీకంత దుడ్లు ఎక్కసం అయితే, మస్తుగ దిని పండండి. నా పిలగోనికి పిచ్చిపిచ్చి యవ్వారాలు నేర్పిస్తే... నేనసలు మంచిదాన్ని గానని తెల్దా!?...

'పోతే... నీ ఆవులు ఎవురు మేపుతారంటే, నా తిత్తిలో దుడ్డు మేపుతుంది అనిందిట!' అట్టుండాది మీ యవ్వారం!" నోట్లో ఉన్న ఆకు వక్క తుప్పర్లుబయటికి వరదలా పడుతుంటే పెద్దగా అరిచింది చాముండి.


"ఆపు! నీ వీధి కుళాయి భాగోతం!.. ఎక్కడికొచ్చి ఏం మాట్లాడుతున్నావో తెలుస్తుందా? దర్శకేంద్రుడు శేషాచలం నా భర్త. ఏదో జాలిపడి నీ కొడుకుని హీరోగా పెట్టుకోవాలి అనుకోబట్టే సరిపోయింది కానీ! లేకపోతే నువ్వు నా ఇంటి బయటఅడుగు పెట్టటానికి కూడా హక్కు లేదు... నీ కొడుకు హీరో అయితే డబ్బు లెక్క పెట్టుకోవడానికి కూడా నీకు టైం చాలదు. ఆయన మిమ్మల్ని ఎక్కడికో... తీసుకు వెళ్లాలని అనుకున్నారు. కానీ నువ్వు ఆకులు నవులుకుంటూ ఇక్కడే పడి ఉంటాను అంటే నీ ఇష్టం!..." అన్నది.

"ఎట్టెట్టా!... నీ మగోడు అంత గొప్పోడేటి! నంగనాచి నాలిముచ్చుగాడు.... ఇంగితం లేక మా మగేస్ గాడికి ఆపద్దాలు సెప్పీసినాడు. గుడ్డ పీలికలు ఆడికి అంటగట్టి తైతక్కలాడిపిస్తానంటాడా?...ఓపాలి బయటికి పిలు... తేలుత్తా సంగతేందో!" అంటూ రెచ్చిపోయింది.

వీళ్ళ గొడవ పక్క అపార్ట్‌మెంట్ దాక వినపడడంతో అప్పుడే దిబ్బరొట్టి ఉల్లికారంతో తింటున్న ఛాయదేవి, చేతికంటిన ఉల్లికారం కడిగే సమయం కూడాలేక, కారం చేత్తో అలాగే పరుగు పరుగున వచ్చేసింది అక్కడికి.

"పండుగ రోజుల్లో ఏమిటొదినా! ఇంటి ముందు ఈ రచ్చ!? ఈ చాముండి నోట్లో నోరు పెట్టి మనం గెలవగలమా అసలూ?" అన్నది నోరంతా తెరచి.

**(సశేషం)**






# సంఘర్షణ

పద్మ పైడిమర్రి- 7675045608

**"సులోచనా!... దేని గురించి అంత దీర్ఘాలోచనలో వున్నావు? లేచి గంట అయ్యింది. కడుపులో అంతర్యుద్ధం గూడా మొదలైంది. ఆ టిఫిన్ కాస్తా పెట్టేస్తే భోజనం దాకా మళ్ళీ నీజోలికిరాను... ఈరోజు క్రికెట్ మ్యాచ్ గూడా వుంది. నన్ను డిస్ట్రబ్ చెయ్యకు." అన్నాడు బాబూరావు.**

**"ఎప్పుడూ తిండీ, క్రికెట్ అంతేనా?... నేను ఎందుకు యిలా ఉన్నానో... నా మానసిక పరిస్థితి ఎలా వుందో, అసలు నేను ఏమి ఆలోచిస్తున్నానో గమనించరా! ఆడవాళ్ళ పరిస్థితి ప్రతీ ఇంట్లో ఇంతేనా!... మాలో మేము ఇలా మదనపడుతో వుండి పోవలసిందేనా?" అంది సులోచన ఆవేశంగా.**

"ఏమైందీ!... రాత్రి బానే వున్నావుగా?" అన్నాడు బాబూరావు.

"అసలు మిమ్మల్ని అని ఏం ఉపయోగం లెండి! ఈ బాధలకు కారణం ఆపైవాడే..." అంది సులోచనా పైకి చూస్తూ!

"పైవాట... వెంకటరావు నిన్నేమన్నా అన్నాడా?" అన్నాడు బాబూరావు ఆవేశంగా.

"అబ్బా! పైవాడు అంటే పైవాటాలో వుండే వెంకటరావు కాదు! మనల్ని సృష్టించిన బ్రహ్మ దేవుడు!" అంది సులోచన.

"సరిపోయింది!... కింద అందరూ అయి పోయారా? పైకి వెళ్ళావు!... ముందు టిఫిన్ తీసుకురా!" అన్నాడు బాబూరావు.

టిఫిన్ ప్లేట్ భర్తకి అందిస్తూ...

"ఏమండీ! మా ఆడవాళ్ళని బ్రహ్మదేవుడు కాకుండా సరస్వతీదేవి సృష్టించి వుంటే బాగుండేదేమో!... కొంచం మా బాధల గురించి, మా మనసు గురించి ఆలోచించి వుండేది. ఒకొక్కసారి పిచ్చి ఎక్కిపోతోం దండీ... ఏమీ చెయ్యాలో తెలియక!" అంది కోపంగా సులోచన.

"ఏంటే! పొద్దున్నే ఈ పిచ్చిగోల!... ఏం చెబుతున్నావో ఒక్క ముక్క అర్థం కావటం లేదు. చట్నీ ఐపోయింది కాస్త తీసుకురా!" అన్నాడు బాబూరావు ఇడ్లీ తింటూ.

"అంతేనండీ! మీకు గోలలాగే వుంటుంది. పుట్టినప్పటినుంచీ ముసలి అయ్యేదాకా ఎవరు ఏమనుకుంటారో అన్న బాధ లేకుండా... హాయిగా జీవించేస్తారు. మీ లోకం మీదే. కానీ మాకు అలా అవ్వదే... అందరి గురించీ ఆలోచించాలి." అంది బాధగా సులోచన.

"దేని గురించే ఈ గొడవంతా!... సరిగ్గా చెబితే ఏమీ చెయ్యాలో చెబుతా!... ఓ పక్కన క్రికెట్ మ్యాచ్ టైం అయిపోతోంది." అన్నాడు బాబూరావు కంగారుగా.

"నా మానసిక సంఘర్షణ కన్నా మీకు ఆ క్రికెట్ మ్యాచ్ ఎక్కువ ఐపోయింది కదా!... అసలు అంతలా ఏముందండీ అందులో! ఒకడు నాకు బాల్ వద్దూ అన్నట్టు ఎదురు గుండా వాడికి విసిరేస్తాడు. వాడు నాకెందు కురా వేసావు? నాకూ వద్దూ! అన్నట్టు ఠపీమని ఎక్కడికో కొడతాడు... మీకు ఇష్టం వున్నా... లేకపోయినా ఇలాగే కొట్టుకోవాలి అన్నట్టు మిగతా వాళ్ళు పరిగెత్తుకుని మరీ వెళ్ళి బాల్ తీసుకుని వచ్చి వాడికే ఇస్తారు. వాడు మళ్ళీ వెయ్యా, వీడు కొట్టా, వాళ్ళూ తేవడం, ఇలా ఎన్నో ఏళ్ళ నుంచీ ఆడుతున్నారు... దీనికి అంతం గూడా లేదనిపిస్తుంది!..." అంది ఆవేశంగా సులోచన.

ఇంక లాభంలేదు అనుకుని బాబూరావు భార్య పక్కన కూర్చుని–

"ఏమైందీ? ఏంటి నీ సమస్య?" అంటూ లాలనగా అడిగాడు.


అంతే! కళ్ళనీళ్ళతో సులోచన... "నా వల్ల కాదండీ ఇంక!" అని నిట్టూర్చింది.

బాబూరావు ఈసారి నిజంగా కంగారు పడ్డాడు.

నేనున్నానుగా! నీకేమికాదు!... ఒంట్లో బాగుండడం లేదా!" అన్నాడు.

"నే చెప్పేది జాగర్తగా వినండి! కంగారు పడకండి. నాతో రండి!..." అంటూ లోపల గదిలోకి తీసుకుని వెళ్ళి అక్కడ వున్న బీరువాని ఒక్కసారిగా తెరిచింది సులోచన.


బాబూరావుకు అప్పటికే బాగా... బీపీ



పెరిగింది ఏమీ వినవలసి వస్తుందో అని.


"చూస్తున్నారుగా! మొత్తం అన్ని రకాలు కలుపుకుని సుమారు మూడు వందల చీరలు వున్నాయి. అన్నీ బానే వున్నట్టు వుంటాయి. కానీ ఇవి కట్టబుద్ధి కాదు. సరేలే!... అస్తమానం ఏమి కొంటాం! అని ఇందులోదే ఏదో ఒకటి కట్టుకుందామంటే, ఎవరేమనుకుంటారో అని ఆలోచన. పోనీలే కొన్ని ఎవరికైనా ఇచ్చేద్దమా అంటే పొరపాటు చెయ్యడం లేదు కదా!... ఇది సరి అయిన నిర్ణయమేనా! అని బుర్ర తిరిగిపోతోంది...

ఇందులో కొన్ని అసలు కట్టుకోలా! అయినా కొత్తవి కొనుక్కోవాలని మనసు లాగేస్తోంది. కానీ చోటు లేదు.... నన్ను ఏం చెయ్యమంటారు?



ఈ మానసిక సంఘర్షణ భరించలేక పోతున్నా... మీకేం మీరు హాయిగా ఒకప్యాంట్, చొక్కాతో... గడిపెయ్యగలరు. మాకు అలా కాదే!... అందుకే నాకు బ్రహ్మ దేవుడి పక్షపాత బుద్ధి మీద కోపం వస్తోంది. మాకే ఎందుకు ఈ మానసిక సంఘర్షణ పెట్టాడు?" అంటూ చంద్రముఖిలా మారిన గంగ మాట్లాడినట్టు తెగ మాట్లాడేస్తూ... "ఏం మాట్లాడరేమిటీ మీరు?" అంటూ వెనక్కి తిరిగిన సులోచనకి క్రికెట్ మ్యాచ్ చూడకుండానే ఔట్ అయిపోయిన బాబూరావు కనిపించాడు.

# ఇండియన్ ఇంక్
## భారతీయ కార్టూనిస్టులు




**ఈ నెల నుండి ఒక ఇతర భాషలకు చెందిన భారతీయ కార్టూనిస్టులను పరిచయం చేయబోతున్నాము.**

**నిర్వహణ: నాగిశెట్టి**

ఈ నెల కార్టూనిస్ట్-
**శ్రీ టి. నందేషు రావు**




**ఈ** నెల మనకు పరిచయం కాబోతున్న ఒడిషా కార్టూనిస్టు-**శ్రీ టి.నందేషురావు.** వీరు నందేషు పేరుతో ఒడియాలో కార్టూన్లు వేస్తుంటారు.

పుట్టిన తేదీ 02.01.1988, వీరి స్వస్థలం-ఆంధ్రా ఒడిషా మధ్య సరిహద్దులో ఉన్న హాడుభంగి గ్రామం.

తండ్రి శ్రీ తంపాల కరువాయ, తల్లి శ్రీమతి లక్ష్మి నారాయణీ దేవి.

వీరు ప్రారంభం నుంచి ఒడిషా భాస్కర్, సర్బాసాధారణ, జాగ్రత్ ఒడిషా, ప్రతిదిన్, ది పొలిటికల్ కారిడార్ వంటి ఒడియా దినపత్రికలలో ఎడిటోరియల్ కార్టూనిస్టుగా పనిచేశారు. తరువాత ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో లో కార్టూనిస్ట్ మరియు ఇల్లస్ట్రేటర్ గా పనిచేశారు.




ఇపుడు ఒడియా దినపత్రిక ది ప్రమేయాలో ఎడిటోరియల్ కార్టూనిస్టుగా పనిచేస్తున్నారు. అలానే రకరకాల పుస్తకాలకు బొమ్మలు పొలిటికల్ పత్రికలకు కార్టూన్లు కూడా వేస్తున్నారు.

ఈయన వరల్డ్ కామిక్స్ ఇండియా అనే సంస్థకు కామిక్ ఆక్టివిస్ట్‌గా పనిచేసి కామిక్ వర్క్‌షాప్‌లను నేపాల్ మరియు ఆంధ్రప్రదేశ్‌తో సహా భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో నిర్వహించారు. వీరు Cysd, Prem, Samskar, Patang, Gnk agragamee, Gmr, Ssa... వంటి NGO లతో కలిసి కామిక్స్‌ని ప్రమోట్ చేయడానికి ఎంతో కృషి చేస్తున్నారు.

వీటితో బాటు మహాక, సర్గీఫులా, అంకుర్ శిశు సాహిత్య ఉత్సబ్, ఆషాయే ఫెస్టివల్ వంటి ప్రభుత్వ, ప్రభుత్వేతర ప్రోగ్రాములకు రిసోర్స్ పర్సన్‌గా పనిచేశారు.

ఇంత చిన్నవయసులో ఈయన చేస్తున్న ఈ కార్యక్రమాలన్నీ చూస్తుంటే కార్టూన్ల మీద వీరికున్న అంకితభావం అర్ధమవుతుంది. వీరి కార్టూన్‌లు చూడగానే మనసుకు హత్తుకుంటుంది.

మరొక విశేషమేమంటే వీరికి తెలుగు కూడా వచ్చు.


వీరి ఫోన్ నంబర్-8249650935


ఫేస్బుక్: https://www.facebook.com/nandeshurao





# సైలెంట్ స్మైల్


## సాధారణ ప్రచురణ కార్టూన్లు






# దోమల పంచాయతీ...

వి.ఆర్. ప్రసాద్, 76759 73777

**పాపం... వాటికి ఏం కష్టమొచ్చిందో ఏమోగానీ ఊళ్ళోవున్న దోమలన్నీ కలిసి పంచాయితీ పెట్టుకున్నాయి. ఊళ్ళో కొన్ని కోట్ల దోమలున్నా... ఆ రోజు శిఖరాగ్ర సమావేశానికి మాత్రం మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఒక్కొక్క వార్డుకి యాభై దోమల చొప్పున యాభై వార్డులకు కలిపి 2500 దోమలు డెలిగేట్స్‌గా హాజరయ్యాయి.**

**ఊరి మొత్తం మీద బాగా కుళ్ళుకంపుకొట్టే పెద్దకాలువమధ్యలో చెత్త పేరుకు పోయిన దిబ్బలాంటిది ఉంటే అక్కడ సమావేశమయ్యాయి.**

వేసవికాలం కావటంతో ఉదయం ఆరు గంటలకే సమావేశం ప్రారంభమయ్యింది.

దోమలన్నీ వాటికాహ్లాదకరమైన ఆ దుర్గంధ భరిత వాతావరణంలో హాయిగా తమతమ స్థానాల్లో ఆశీనులయ్యాయి. ఉన్నవాటిలో కాస్త వయసులో పెద్దదైన రాణీ దోమ ఆ రోజు సమావేశానికి అధ్యక్షత వహించింది.

“ప్రియాతిప్రియమైన కటుకీట మహాశయు లారా మీ అందరికీ... అంటువ్యాధి అభివంద నాలు. మన రాష్ట్రంలో దోమలజాతికి గొప్ప చరిత్రవుంది... మనకు దోమ అనే పేరే కాకుండా, కటుకీటము, చీకటీగ, మశకము, తీక్షతుండము అనే గొప్పగొప్ప పేర్లు కూడా ఉన్నాయి... మన వంశదీపం ఆరిపోకుండా తమ అరచేతుల్ని అడ్డుగావుంచి, మన సంత తిని పెంచి పోషిస్తున్న ఈ ఊరి ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి, అధికారులకు ముందుగా నా కృత జ్ఞతలు తెలియజేస్తున్నానుణ” రాణీదోమ ఉప న్యాసం ప్రారంభించగానే ఒక దోమ మధ్యలో అడ్డొచ్చి...“మన జాతి అభివృద్ధికి ప్రజలు ఎలా దోహదపడ్డారు? మనం వాళ్ళకెందుకు కృత జ్ఞతలు చెప్పాలి?” అని ప్రశ్నించింది.

“ఓ అదా! నీ అనుమానం... అసలు మనం ఈ రోజు ఇంత ఆనందంగా ఉన్నామంటే... అందుకు ప్రజలే కారకులు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి, నీరు నిలువ లేకుండా చూసుకోండి, మురికి కాలువల్లో చెత్త




వేయకండి అంటూ కార్పొరేషన్‌వాళ్ళు ఎన్ని జాగ్రత్తలు చెప్పినా, ఎంత మొత్తుకుంటున్నా ససేమిరా వినం అంటూ... చుట్టూ అపరిశుభ్ర వాతావరణాన్ని పెంచుకుంటూ, మన ఉనికికి సహాయపడుతోంది ప్రజలేకదా?” రాణీదోమ విషయం వివరించింది.

“అంతేకాదు... పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకొనకుండా, ఒకప్రక్క మనల్ని పెంచి పోషిస్తూ, మరోప్రక్క మన జాతిని అంత మొందించాలని... అమాయకంగా దోమల చుట్టలు, బాడీగార్డ్ బిళ్ళలు, స్లీప్‌వెల్ పుల్లలు వాడుతూ పరోక్షంగా మన రోగనిరోధకశక్తిని పెంచుతూ మన ఉనికిని మరింత బలపరుస్తూ న్నదికూడా ప్రజలేకదా?!” రాణీదోమకు మద్దతుగా మరో ముసలి దోమ వంతపాడింది.

“అది సరే... మరి మన జాతివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏవిధంగా సహాయ పడుతున్నారు?” ప్రశ్నించిందో యువదోమ... సమాధానం తెలిసికూడా.

“అయితే వినండి చెబుతా... అందుగల డిందులేదని సందేహంబువలదు... అన్న ట్టుగా, ఊర్లో మనం లేని సందు లేదు, మన రెక్కలహోరు వినిపించని మురిక్కాలువలేదు, మురికివాడల్లో మనం ముట్టని పదార్థం లేదు, కుట్టని పేదవాడులేడు! అయినా, ఏడాదికో సారి దోమల నివారణ కార్యక్రమం అంటూ మేయరో, మినిస్టరో వచ్చి దండలేయించుకొని నాలుగు మాటలు చెప్పి వెళ్ళిపోతారుతప్ప, అసలు మనం ఎక్కడ పుడుతున్నాము? ఏ వాతావరణంలో పెరుగుతున్నాము? మనకు ఎంత గొప్ప బలగంవుంది? మన రోగనిరోధక శక్తి ఎంత బలమైనది? మనకాటు ఆరోగ్యానికి ఎంతచేటు?... అనే విషయాలేమీ చర్చించరు. జనం కూడా వాళ్ళెల్లిపోగానే అన్నీ మర్చి పోయి, పనుల్లో మునిగిపోతారు!” విషయం అర్థమయ్యేలా వివరించింది రాణీదోమ.

“మరి అధికారులు, ఉద్యోగుల సంగతేంటి, వాళ్ళేం చేస్తున్నారు? కాస్త అర్థమయ్యేలా చెప్పండి బాస్! ఇక్కడ కొత్తగా మన సంఘంలో చేరిన దోమలు చాలా ఉన్నాయి. అవికూడా తెలుసుకుంటాయి!” చెన్నై, బెంగుళూరు మురికివాడలకు టూర్‌కి వెళ్ళొచ్చిన కుర్రదోమ

హుషారుగా అడిగింది.

"వాళ్ళేమీ చెయ్యటం లేదు కనుకనే మనం ఇంత స్వేచ్ఛగా తిరగ్గలుగుతున్నాం! మా ముత్తాతల కాలంలో దోమల నివారణకోసం మున్సిపాలిటీలలో ఎన్నో చర్యలు తీసుకొనేవారంట. రోడ్లమీద చెత్తను ఎప్పటికప్పుడు తీసేయటం, కాలువలు రోజూ శుభ్రం చేయటంతోపాటు, కాలువల్లో ఎమ్మెల్ ఆయిల్ అనబడే మస్కిటో లార్వాసిడ్ ఆయిల్ చల్లేవారంట. అది చల్లగానే కాలువలో నీటిపై ఒక పంచరంగుల పొర ఏర్పడి, ఆ పొర కిందవున్న మన పిల్లలకు ఆక్సిజన్ అందక ఊపిరాడక చచ్చిపోయేవారంట... ఆ నీళ్ళ మీదనే ఉన్న దోమ గుడ్లు పాడైపోయి మన సంతతి అంతరించిపోయేదట. అలా అంతరించిపోగా బతికి బట్టకట్టగలిగినవాళ్ళ వారసులమే మనమంతా!" విచారవదనంతో ఫ్లాష్‌బ్యాక్ చెప్పింది రాణీ దోమ.

"పొమ్మనలేక పొగపెడతారన్నట్టు... మనవాళ్ళను చంపటానికి... కార్పొరేషన్ సిబ్బంది రోడ్లెమ్మట తిరిగి పొగకూడా వేసేవారంట కదా... మా తాత చాలాసార్లు చెప్పగా విన్నాను!" ఒక కుర్రదోమ ఓ మూల నుండి గుయ్యిమంటూ ఎగురుతూ అడిగింది.

"ఔన్రా! బుడ్డోడా... నిజమే! అప్పట్లో వర్షాకాలం వచ్చిందంటేచాలు; సాయంత్రం పూట వీధులెమ్మట పొగవేసేవారు. దాన్ని ఫాగింగ్ అనేవారు... ఆ పొగబారినపడి మనవాళ్ళు ఎంతోమంది ప్రాణాలు కోల్పోయేవారంట... కానీ, మన అదృష్టం బాగుండి మున్సిపాలిటీల్లో వున్న ఫాగింగ్ మెషీన్లన్నీ మూలన పడ్డాయి. వాటిని రిపేర్ చేయించే దిక్కేలేదు!" రాణీదోమ కుర్రదోమకు విషయం క్లారిఫై చేసింది.

"మరిప్పుడు ఎమ్మెల్ ఆయిల్, ఫాగింగ్... ఇవన్నీ ఎందుకు ఆగిపోయాయి?మన దోమల సంఘం తరఫున ఏమైనా విజ్ఞాపనపత్రం ఇచ్చారా? లేక జీవహింసకు పాల్పడవద్దని ప్రభుత్వం నుండి మేయర్‌గారికేమైనా ఆదేశాలొచ్చాయా?" వెనుక చెత్తకుప్ప మీద కూర్చున్న ఒక చిలిపిదోమ అడిగింది.


"అబ్బే... అదేమీ కాదోయ్! అటు ప్రభుత్వ ఖజానా ఖాళీ అయిపోవటంతో కార్పొరేషన్‌కి వచ్చే నిధులు ఆగిపోయాయి, ఇటు పన్నుల ద్వారా వచ్చే ఆదాయం సిబ్బంది జీతాలకే చాలక కరెంటు బిల్లులు కట్టటానిక్కూడా అధికారులు అల్లాడిపోతున్నారు; ఇక ఎమ్మెల్ ఆయిల్, ఫాగింగులు ఏం బెట్టిచేస్తారు. స్థానిక నాయకులు కూడా ప్రజారోగ్యాన్ని పక్కనపడేసి వాళ్ళ సొంత ఆదాయాలు పెంచుకొనే పనిలో పడిపోయారు. ఇక వాళ్ళకు మన గురించి పట్టించుకొనే టైమెక్కడుంది. మన కార్పొరేటర్ల గోలపడలేక ఎప్పుడైనా ఫాగింగ్ చేసినా... కొందరు అవినీతిపరులైన అధికారుల చేతి




వాటం మూలంగా ఫాగింగ్ కోసం వినియో గించే మలాథియాన్, డీజిల్ అన్నీ కల్తీవే కావ టంతో ఆ పొగ పవర్‌కు మన ముసలి దోమ లకు దగ్గుకూడా రావటంలేదు!" గుట్టంతా విప్పేసింది రాణీదోమ.

సమావేశానికి హాజరైనవాళ్ళందరి అను మానాలు నివృత్తి చేసిన తరువాత– "ఇక ఇప్పుడు మన సమస్యలు, డిమాండ్ల గురించి చర్చించుకుందాం!... ఎవరైనా ఒకరిద్దరు ముందు కొచ్చి మాట్లాడండి!..." హుకుం జారీ చేసింది రాణీదోమ.

"ఓకే బాస్... మన దోమలందరి తరఫున సమస్యలు–కం–డిమాండ్లు మీ ముందుంచు తున్నాను. ముఖ్యంగా నేను చెప్పొచ్చేదేమంటే, వర్షాకాలం సమీపిస్తోంది కాబట్టి, డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, మెదడువాపువంటి ప్రాణాంతకవ్యాధులు, విషజ్వరాలు వస్తాయనే భయంతో... మున్సిపాలిటీలు ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకోకూడదు! కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా సంవత్సరాల తరబడి ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్తతో నిండి పోయిన ప్రధాన కాలువలను డీసిల్టింగ్ చెయ్య కుండా ఎప్పటిలాగే వదిలెయ్యాలి, ఎమ్మెల్ ఆయిల్ స్ప్రేచెయ్యటం, ఫాగింగ్ చేయటం వంటి ప్రమాదకరమైన పనులజోలికి పోకూ డదు. దోమల నివారణకు సహకరించండి వ్యాధులను నివారించండి! అంటూ–ప్రతి వర్షా కాలం కరపత్రాలు పంచి మొక్కుబడిగా చేసే




ప్రచారకార్యక్రమాలవంటివి చేపట్టి మన మనో భావాలను దెబ్బతీయకూడదు. మరీ ముఖ్యంగా దోమల మందు చుట్టలు, బిళ్ళలు, పుల్లలు మొదలైనవాటి తయారీని నిలిపివేసి మన ప్రాణాలకు రక్షణ కల్పించాలి. మన పిల్లల ప్రాణాల్ని హరించే గంబూషియావంటి చేపల్ని కుంటల్లోను; గుంటల్లోను వదలటంలాంటి అమానుష చర్యలకు పాల్పడకూడదు... ఒక్క మాటలో చెప్పాలంటే, మన దోమజాతికి హాని కలిగించే ఎటువంటి చర్యలు తీసుకొనకుండా కార్పొరేషన్ అధికారులు ఎప్పటిలాగే మన సంక్షేమానికీ, వంశాభివృద్ధికీ సహకరించాలి. మన ఉనికికి ఆటపట్టయిన చేపలమార్కెట్లు, మాంసం దుకాణాలవద్ద యధావిధిగా నిత్యం అపరిశుభ్రవాతావరణం ఉండేలా ప్రత్యేక శ్రద్ధ




తీసుకోవాలి...ఏడాదికోసారి మనం జనంలో కెళ్ళి జరుపుకొనే చికెన్‌గున్యా, మలేరియా, మెదడువాపు మహోత్సవాలకు ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేయాలి, ముఖ్యంగా, ఈ సంవ త్సరం ఆగస్టు 20న 'ప్రపంచ దోమల దినో త్సవా'న్ని దేశంలోనే అత్యధిక మురికివాడలున్న మన కార్పొరేషన్‌లో నిర్వహించటానికి రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన నిధులు మంజూరు చేయాలి!" అంటూ... ఒక కుర్రదోమ తన ఉపన్యాసంతో సభను ఉర్రూతలూగించేసింది.

"ఓకే... ఓకే! ఇక మన సమస్యలు – డిమాండ్లు అన్నీ ఒక పేపరు మీద రాసి... ఎల్లుండి ఉదయం పదిగంటలకు మన కార్పొ రేషన్ మేయర్ గారికి, కమిషనర్ గారికి, కార్పొరేటర్లకు విజ్ఞాపనపత్రం అందజేద్దాం... అందరు కార్పొరేషన్ ఆఫీసుకి సమయానికి వచ్చేయండి..." రాణీ దోమ ఆదేశాలు జారీ చేసింది.

"కార్పొరేషన్ మేయర్స్ జిందాబాద్, కమిష నర్స్ జిందాబాద్... కార్పొరేటర్స్ జిందా బాద్... దోమల ఐక్యత వర్ధిల్లాలి... వర్ధిల్లాలి.. వర్ధిల్లాలి!" అన్ని దోమలు ఏకకంఠంతో నినా దాలు చేస్తుండగా... "ఇంతటితో ఈ సమా వేశం ముగిసింది" అంటూ ఓ ముసలిదోమ వందన సమర్పణ చేసింది.

సమావేశం సఫలంకావటంతో సంతో షంతో దోమలన్నీ ఎగిరి తమతమ మురికి వాడలకు గుయ్యిమంటూ గోలగోలగా తరలి పోయాయి.

# ప్రేమకు పరాకాష్ఠ

బుద్ధవరపు కామేశ్వరరావు, 98480 47322

**"ఇదిగో, తికమకా! ఇక్కడికి వచ్చిన ఈ మూడు సంవత్సరాలలో, నువ్వు ఎన్నో విషయాలు అవగతం చేసుకున్నావు కదా?" యువకుడైన తికమక రావును అడిగాడు ఆ పెద్దాయన.**

**"ఔను గురువుగారూ! నేను ఇక్కడకు వచ్చిన తరువాత, మీ నేతృత్వంలో చాలా మంచి విషయాలు నేర్చుకున్నాను... అలాగే మంచి మిత్రులను కూడా సంపాదించు కున్నాను." వినయంగా చెప్పాడు తికమక రావు.**

"అయితే, నీకు ఓ విషయం చెప్పాలి. రేపటి నుంచి నీకు ఇక్కడ ఉండే అర్హత లేదు తికమకా!"

చావు కబురు చల్లగా చెప్పాడు పెద్దాయన.

"అలా అనకండి గురువుగారూ! నేను మీ అందరినీ వదిలి ఒక్క రోజు కూడా ఉండలేను." ఆందోళనగా చెప్పాడు తికమక రావు.

"ఒరేయ్, తికమకా! ఏ విషయంలోనూ కూడా ఇంత పిచ్చిప్రేమ ఉండకూడదురా! అయినా పాత నీరు వెళ్తేనే కదా... కొత్త నీరు వచ్చేది!" సముదాయించాడు పెద్దాయన.

"వారాలా తిరిగిన నన్ను, ఇక్కడికి తీసుకుని వచ్చి, ఓ మనిషిని చేసారు. అంతే కాదు... అన్ని సౌకర్యాలూ కల్పించి, నాకు ఉచిత శిక్షణ కూడా ఇప్పించారు. అందుకే నాకు ఇక్కడ నుంచి వెళ్లాలని లేదు గురూజీ!" అసలు విషయం బయట పెట్టాడు తికమక రావు.




"వెళ్లక తప్పదు బాబూ! ఇక్కడనే కాదు, ఎక్కడున్నా సరే...ఒక విషయం గుర్తు పెట్టుకో, నువ్వు చెప్పే మాటల్లో, అలాగే చేసే పనుల్లో కొంచెం విచక్షణ ఉండాలి! అలా అయితేనే ఎక్కడైనా బ్రతకగలవు. అర్థమయ్యింది కదా?" నీతి బోధ చేసాడు పెద్దాయన.

"అవన్నీ సరే కానీ... నేను ఇక్కడే ఉండా లంటే ఏం చేయాలి గురువుగారూ!" అను మానంగా అడిగాడు తికమక రావు.

"నువ్వు ఏం చేసినా ఇక్కడ ఉండడం కుదరదు తికమకా! కానీ, నీకు ఇష్టం లేక పోయినా సరే, ఓ సారి నేను చెప్పినట్లు చేస్తే మటుకు..." చెబుతూ మధ్యలో ఆగాడు పెద్దాయన.

"చెప్పండి గురువుగారూ!" ఆనందంగా అడిగాడు తికమక రావు.

"......................." విషయం చెప్పాడు పెద్దాయన.

రెండు రోజులు తరువాత...

"సాక్ష్యాధారాలను పరిశీలించిన పిదప, నిందితుడు అయిన ఈ తికమక, తన గురువుగా భావించే జాలేశ్వరరావు అనే ఈ ప్రభుత్వోద్యోగిని, విధినిర్వహణలో ఉండగా... విచక్షణ మరచి ఆయనపై దాడి చేసినట్టు ఋజువు అయినందున, ఈ తికమకకు మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించడమైనది."

కోర్టులో జడ్జిగారు ఇచ్చిన తీర్పు విని... తమ పాచిక పారినందుకు లోలోపల ఆనందపడుతూ... తిరిగి మళ్లీ జైలుకు బయలుదేరారు జైలర్ జాలేశ్వరరావు మరియు పరమ బద్ధకస్తుడైన లేత దొంగ తికమక రావు.



# నవ్వులాట




గాంధీ మనోహర్, 98490 51846

## ఊహాతీతం

**లెసన్ చెప్తున్న సోంబాబుకు స్కూల్ బెల్ శబ్దం వినిపించేసరికి చెప్పడం ఆపి క్లాస్ రూమ్ నుండి బయటికి వచ్చాడు. మరో క్లాస్‌కు వెళ్లే ముందు స్టాఫ్‌రూమ్‌లోకి వెళ్లి నీళ్ళు తాగుతూ ఓ టీచర్ తో మాట్లాడుతున్నా వ్యక్తి కేసి చూశాడు.**

**తన ఫ్రెండ్ సౌరబ్ అని గుర్తించి వెళ్లి వీపు మీద చరిచాడు.**




సౌరబ్ ఎవరా అన్నట్టు చూసి- "హాయ్! సోంబాబు గారు.. మీరు పనిచేస్తున్నది ఈ స్కూల్లేనేనా?" అని అక్కడి నుండి మాట్లాడు కుంటూ ఇద్దరూ బయటికి వచ్చారు.

మాటల సందర్భంలో సౌరబ్ తను కొన్ని నెలల క్రితం డివోర్స్ తీసుకున్నాడనీ ఇప్పుడు తను మళ్ళీ పెళ్లి చేసుకోబోతున్నట్టు చెప్పాడు. సౌరబ్ వయసు సోంబాబు లాగే యాభైకి పైనే వుంటుంది... తను కూడా డివోర్సీ కాబట్టి సౌరబ్‌లాగే తను మళ్ళీ ఎందుకు పెళ్లి చేసుకో కూడదు? అని సోంబాబు తన మనసుతో చర్చలు జరిపాడు.

సోంబాబు మనసు పాజిటివ్‌గా స్పందిస్తూ 'హ్యాపీగా చేసుకో బ్రో! ఇప్పటికే చాలా ఆలస్యం చేశావు... మాట మీద నిలకడలేని ఈ సభ్య సమాజం గురించి పట్టించుకోకు.గో ఎహెడ్!" అని మోటివేట్ చేసింది.

స్కూల్ నుండి ఇంటికి చేరుకున్న సోంబాబు బైక్ పార్క్ చేసి జేబులో నుండి మొబైల్ తీసి చూశాడు. మూడు మిస్సడ్ కాల్స్ వున్నాయి.

ఆ కాల్స్ చేసింది భాస్కర్. తన చిన్న నాటి ఫ్రెండ్..అప్పుడప్పుడూ అతను ఫోన్ చేసి చిన్న నాటి సంగతుల్ని సోంబాబుకు గుర్తు చేస్తూ ఉంటాడు.

సోంబాబు చిన్నప్పుడు తన మేనమామ ఇంట్లో వుండి తిరుపతి దగ్గర పూలకుంటలో టెన్త్ క్లాస్ వరకు చదువుకున్నాడు. ఆ తర్వాత బియ్యే వరకు విజయవాడలో చదువుకుని, హైదరాబాద్ లోనే ఉద్యోగం చూసుకుని అక్కడే పెళ్లి చేసుకోవడం, డివోర్స్ తీసుకోవడం కూడా జరిగిపోయింది. దాంతో అప్పటినుండి చిన్న నాటి ఫ్రెండ్స్‌లో భాస్కర్ తప్ప తనకి ఎవరి తోనూ కాంటాక్ట్స్ లేవు.

ఇంట్లోకి వచ్చిన సోంబాబుని ఉద్దేశించి-

"రేయ్ సోంబూ!... కాఫీ ఫ్లాస్క్ లో వుంది. తాగు. నేను వెళ్లి... గోధుమ పిండి తీసుకుని వస్తాను." అని బయటకు వెళ్ళింది ఆయన అమ్మ.

సోంబాబు మొహం కడుక్కొని... కాఫీ తాగుతూ భాస్కర్‌కు కాల్ చేశాడు.

భాస్కర్ ఫోన్ లిఫ్ట్ చేసి- " రేయ్ సోంబాబు! మన టెన్త్ క్లాస్ బ్యాచ్ రీ యూనియన్ అవుదా మని నేనే ప్రపోజల్ పెట్టాను. అందరూ ఓకే అన్నారు. నువ్వు కూడా తప్పకుండా రావాలి... డిసెంబర్ ఇరవయ్యవ తేదీ. మర్చిపోవద్దు." అన్నాడు.

"నీ గర్ల్ ఫ్రెండ్ మల్లిక కూడా వస్తోందా?" టీజింగ్‌గా అడిగాడు సోంబాబు.

"నా గర్ల్ ఫ్రెండ్ ఏంట్రా? అప్పుడేదో తెలిసీ తెలీని వయసులో నేనే లవ్వూ గివ్వూ అని ఆ అమ్మాయి వెంట తిరిగే వాడ్ని. పాపం తనకి నేను తనని ప్రేమిస్తున్నాన్న విషయం తెలీదు." అని అన్నాడు భాస్కర్.


"తెలీకేమీ కాదురా! నువ్వు నల్లగా పొట్టిగా వున్నావని తనకి నువ్వంటే ఇష్టం లేదు!... అందుకే తెలీనట్టు నటించింది." అని ఆరో పిస్తూ అసలు సంగతి చెప్పాడు సోంబాబు.

"లేదురా! తను అలాంటిది కాదు... కాక పోతే నాకు మల్లిక అంటే చాలా ఇష్టం రా!... తను నాకు దక్కకపోయే సరికి లైఫ్‌లో పెళ్ళి చేసుకోకూడదనుకుని అలాగే ఉండిపోయాను." అని నిరాశగా అన్నాడు భాస్కర్.

"ఈమధ్య మల్లిక నీకేమైనా కనిపించిందా?" అని అడిగాడు.

"ఆఁ!... పోయిన వారం తన కూతురు పెళ్ళికి వెళ్ళాను.లీలావతి, నూర్జహాన్, యశోద, సులోచన కూడా వచ్చారు." అని అన్నాడు భాస్కర్.

'సులోచన' పేరు వినగానే... సోంబాబు ఒంట్లో వైబ్రేషన్ వచ్చింది. సులోచనని చూసి దాదాపు నలభై ఏండ్లు అవుతోంది... ఇప్పుడు ఎలా వుందో...పెళ్ళైన కొత్తలోనే ఆమె భర్త




చనిపోయాడనీ మళ్ళీ పెళ్లి చేసుకోకుండా అలాగే ఉందనీ తెల్సింది.

సోంబాబు ఆలోచనకు అడ్డుకట్ట వేస్తూ–

"రేయ్ ..యశోద, మల్లిక, స్వరూప, నూర్జ హాన్, నీరజ,సులోచన, సంగీత, మాధవి, సావిత్రి అందరికీ ఫోన్లు చేశాను. అందరూ తప్పకుండా వస్తామని మరీ మరీ చెప్పారు." అని...

"రేయ్ శ్రీకాంత్ గాడు ఫోన్ చేస్తున్నాడు... నీకు మళ్ళీ ఫోన్ చేస్తా!" అని భాస్కర్ కాల్ కట్ చేశాడు.

సోంబాబు పదో తగరగతి చదువుతున్న ప్పుడు తను సులోచనని లవ్ చేశాడు. తన ప్రేమని వ్యక్తం చేస్తూ లవ్ లెటర్ ఇచ్చాడు.


సులోచన కూడా తన ప్రేమని టపీ మని యాక్సెప్ట్ చేసేసింది... తదనతరం ఇద్దరూ సీక్రెట్‌గా సినిమాలకు పార్కులకు వెళ్ళ సాగేరు.

వాళ్ళ ప్రేమ అంతటితో ఆగిపోకుండా... ఇద్దరూ ఎక్కిడికైనా లేచిపోయి పెళ్లి చేసుకోవా లనుకున్నారు.

కానీ వేరే వేరే కారణాలవల్ల అది కార్య రూపం దాల్చలేదు.

ఇంతలో టెన్త్ క్లాస్ అయిపోవడంతో సులో చన నాన్నకు వేరే ఊరికి ట్రాన్స్ ఫర్ అవడంతో వాళ్ళ ప్రేమ ఫుల్‌స్టాప్ పడిపోయింది.

ఈ విషయం తనకీ సులోచనకు తప్ప ఎవరికీ తెలీదు. తన బెస్ట్ ఫ్రెండ్ భాస్కర్‌కు కూడా.




నలభై ఏండ్ల క్రితం జరిగిన సదరు ఇన్సి డెంట్‌ని సోంబాబు గుర్తు చేసుకున్నాడు.

✦✦✦

డిసెంబర్ ఇరవయ్యవ తేది అంటే దాదాపు మూడు నెలల టైం వుంది.

ఆ రోజు ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురుచూడ సాగేడు సోంబాబు.

సౌరబ్ పెళ్లి ప్రస్తావన తన అమ్మ దగ్గర తెచ్చాడు సోంబాబు.

"నువ్వు కూడా పెళ్లి చేసుకోరా సోంబూ!.. నిన్ను కాదనుకుని వెళ్ళిపోయిన నీ భార్యే మళ్ళీ పెళ్లి చేసుకున్నప్పుడు మగ పుట్టుక పుట్టి నువ్వెందుకు పెళ్లి చేసుకోకుండా వుండాలి?" అని సగటు అమ్మగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది సరోజమ్మ.

మాజీ లవర్ సులోచననే తను ఎందుకు పెళ్లి చేసుకోకూడదు? అని సోంబాబు తనని తానే ప్రశ్నించుకుని...

'ఎస్! నేను సులోచననే పెళ్లి చేసుకోవాలి. విడో అయిన ఆమెకు కొత్త జీవితాన్ని ఇవ్వాలి. ఆ విషయం స్కూల్ రీ యూనియన్ అప్పుడు సులోచనతో మాట్లాడి తేల్చేసుకోవాలి!' అని నిర్ణయించుకున్నాడు.

భాస్కర్ వాట్స్ అప్ గ్రూప్ క్రియేట్ చేశాడు.

అందులో వున్న సులోచన ఫోటో చూసి సోంబాబు షాక్ అయ్యాడు.

మిడిలేజీలో కూడా హిందీ సినిమా హీరో యిన్స్‌లాగా స్లిమ్‌గా, చూడముచ్చటగా వుంది.

సులోచనకు తను కూడా అందంగా కనిపించాలనుకున్నాడు సోంబాబు.

తనకున్న బాన పొట్టని యుద్ధప్రాతిపదికన తగ్గించుకోవాలని జిమ్‌లో జాయిన్ అయ్యాడు. ఎక్కువ టైం అక్కడే గడుపుతూ పొట్ట రహిత సోంబాబుగా కనిపించాలని ఆ పనిలో బిజీగా వున్నాడు.

తనకున్న బట్టతల కోసం విగ్గు కొనాలనుకున్నాడు. కానీ అది నచ్చక తను ఇన్నాళ్ళూ పొదుపు చేసి దాచుకున్న పాతిక లక్షలను ఖర్చు పెట్టి హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకున్నాడు. దాంతో సోంబాబు ఇప్పుడు ముప్పై ఏండ్ల యువకుడిలా కనిపిస్తున్నాడు.

మొత్తానికి డిసెంబర్ ఇరవయ్యవ తేది రానే వచ్చింది... టెన్త్ క్లాస్ చదివిన విద్యార్థులు అందరూ పూలకుంట కు చేరుకున్నారు. చాలా ఏండ్ల తర్వాత అందరూ కలవడంతో ఒకరికొకరు గత స్మృతులు చెప్పుకుంటూ, నవ్వుకుంటూ వున్నారు.

సులోచన తన వైపు రావడం సోంబాబు గమనించాడు. నలభై ఏండ్ల క్రితం రూపుదిద్దుకున్న తమ టీనేజ్ లవ్ స్టోరీ ఇప్పుడు తన కళ్ళముందు కదిలింది.

వస్తున్న సులోచన వైపు రొమాంటిక్‌గా చూస్తూ సరసమైన నవ్వు నవ్వాడు సోంబాబు.

సులోచన సిగ్గుపడుతూ వచ్చి సోంబాబుని పలకరించింది.

సినిమా హీరో మహేష్ బాబులా ఉన్నాడని కితాబు కూడా ఇచ్చింది. దాంతో సోంబాబు సంతోషంతో పొంగిపోయాడు.

ఇంతలో భాస్కర్ వచ్చి సోంబాబుతో మాట్లాడుతుంటే ఎవర్నో పలకరించడానికి సులోచన పక్కకు వెళ్ళింది.

భాస్కర్ నల్లగా, పొట్టిగానే కాకుండా బట్టతల, బాన పొట్టతో చూడటానికి వికారంగా వున్నాడు. అలా వున్న భాస్కర్ దుస్థితి మీద మనసులోనే సానుభూతి ప్రకటించుకున్నాడు సోంబాబు.

కాసేపు తర్వాత అందరూ లంచ్‌కు కూర్చున్నారు. సులోచన వచ్చి సోంబాబు పక్కనే కూర్చుంది.

తమ చిన్న నాటి ప్రేమ విషయాలు గుర్తు చేయకుండా ఏవేవో మాట్లాడుతోంది సులోచన. ఆమెకి వాళ్ళ లవ్ స్టోరీ గుర్తు లేదేమోననే డౌట్ కూడా వచ్చింది సోంబాబుకి.

సమయం సందర్భం చూసుకుని తన పెళ్లి విషయం సులోచనతో మాట్లాడాలని అవకాశం కోసం చూస్తున్నాడు సోంబాబు.

లంచ్ తర్వాత అందరూ స్టేజ్ దగ్గరకు చేరుకున్నారు. ఒక్కొక్కరు స్టేజ్ ఎక్కి టెన్త్ క్లాస్ రోజులని గుర్తు చేసుకుని చెబుతున్నారు.

చివర్లో భాస్కర్ స్టేజ్ మీదికి వచ్చి మాట్లాడుతూ– "నేను ఇప్పుడు అందరూ సర్ప్రైజ్ అయ్యే విషయం చెబుతాను!" అని తనూ సులోచన పెళ్లి చేసుకోబోతున్నట్టు ప్రకటించాడు.


ఇది వినగానే సోంబాబుకు కళ్ళు బైర్లు కమ్మాయి.


ఇంతలో సులోచన సిగ్గుపడుతూ వచ్చి భాస్కర్ పక్కన నిలబడి మైక్ అందుకుని–

"మల్లిక కూతురి పెళ్లిలో భాస్కర్ నన్ను కల్సి నాకు మ్యారేజ్ ప్రపోజ్ చేశాడు. నేను రెండు రోజులు అలోచించి ఓకే చెప్పాను. మా పెళ్లి గురించి ఎవరికీ చెప్పకుండా... ఇప్పుడు సర్ప్రైజ్‌గా ఎనౌన్స్ చేద్దాంఅనుకున్నాం." అని అంది.

భాస్కర్ ఉంగరం తీసి సులోచనకు తొడిగాడు.


దాంతో అందరూ స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు... ఒక్క సోంబాబు తప్ప!









# స్మైలెంట్ స్మైల్


## సాధారణ ప్రచురణ కార్టూన్లు








# పెళ్ళిలో గందరగోళం

బొందల నాగేశ్వరరావు, 9500020101

**"ఆఁ... పెళ్ళి కూతుర్ని తీసుకొచ్చి పీటలమీద కూర్చోపెట్టండమ్మా!" అన్నాడు పురోహితుడు మంత్రాలను చదువుతున్నట్టే.**

**జనం మొత్తం పెళ్ళి కూతురు ఎంత అందంగా వుంటుందో చూడాలన్న ఆత్రుతతో ఆమె గది వేపు చూశారు. పెళ్ళికూతురు రాలేదు.**

**మూడు నిముషాల తరువాత ఒకావిడ గబగబా పంతులుగారి వద్దకొచ్చి ఏదో రహస్యాన్ని చెపుతున్నట్టు మెల్లగా అతని చెవిలో... "పంతులుగారూ! పెళ్ళి కూతురు కనబడ్డంలేదండి!" అంది.**

"ఏమిటీ?! పెళ్ళికూతురు కనబడ్డం లేదా?" పెద్దగా అరిచినట్టు అన్నాడు పురోహితుడు.

పురోహితుడి ఆ మాట మంటపంలోని జనా లందరికీ సెకన్లమీద చేరిపోయింది.

ఇక ఆగలేక అందరూ రకరకాలుగా గుస గుసలాడుకొంటున్నారు.

అప్పుడు ఓ స్థూలకాయుడు హాయిగా తన బొజ్జను తడుముకొంటూ... చిన్నగా నవ్వు కొంటూ పురోహితుడి వద్దకొచ్చి చాలా కూల్‌గా

"పంతులుగారూ! పెళ్ళి కూతురు అర్థ గంటకు ముందే తను ప్రేమించిన ప్రియుడితో జంప్!... బయట ఎవరో అనుకొంటుంటే విన్నాను!" అని చెప్పి జనాల్లో కలిసిపోయాడు.

అప్పుడు పెళ్ళికూతురు తండ్రి పరిగెత్తినట్టు పురోహితుడి వద్దకొచ్చి– "ఇప్పుడెలాగండి? పంతులుగారూ!?" నిప్పులు తొక్కుతున్నట్టు ఆదుర్దాతో అన్నాడు.

"నన్నడుగుతావేమిటయ్యా! వియ్యంకుల వారి కాళ్ళమీద పడి బ్రతిమాలుకొని... మీ రెండో పిల్లను పీటల మీద కూర్చో పెట్టు... ఫో!" అన్నాడు మంత్రాలను చదువుతూనే పురోహితుడు.

ఈ తతంగాన్నంతా... పెళ్ళి పీటల మీద కూర్చొని చోద్యం చూస్తున్న... పెళ్ళికొడుకు ప్రేమానంద్ కలుగజేసుకొని ముసిముసి నవ్వు లతో– "ఇదిగో పంతులూ! అడగాల్సింది మా నాన్నను కాదు! పెళ్ళి చేసుకోబోయే నన్ను. ఆయన చిన్న కూతురికి ఇప్పుడు వయస్సు పదేళ్ళే! దాన్ని చేసుకొని నా చంకనేసుకొని తిరగమంటావా?! ఆఁ?" అన్నాడు.

"అయితే అల్లుడూ! ఇదిగో...ఇది మా అన్న కూతురే! నీకు కరక్టు జోడి! దీన్ని చేసుకో! లేకుంటే మంటపంలో నా పరువు పోద్దయ్యా! నా మీద దయుంచు..." బ్రతిమాలాడు లేచి పోయిన పిల్ల తండ్రి.

"కుదర్దు! ఈ పిల్ల నల్లగా వుంది!" అన్నాడు పెళ్ళికొడుకు ప్రేమానంద్.

"అయితే ఈ పిల్లను పీటలమీద కూర్చోపెట్ట మంటావా?..." జనంలోంచి మరో పిల్లను లాకొచ్చి చూపించాడు... లేచిపోయిన పిల్ల తండ్రి.

"న్నో! అదీ కుదర్దు. ఆ పిల్ల పొట్టిగా వుంది!" సీరియస్సుగానే అన్నాడు పెళ్ళికొడుకు.

"అయితే దీన్ని చేసుకో! ఇది ఉద్యోగం కూడా చేస్తోంది." ఇంకో పిల్లను లాకొచ్చి చూపాడు లేచిపోయిన పిల్ల తండ్రి.

"కుదర్దు! దానికి జుట్టు లేదు! టోపీ తగిలిం చుకొని తిరుగుతోంది!" నవ్వుతూ అన్నాడు సీరియస్సు నుంచి తేరుకొని పెళ్ళికొడుకు.

ఆ తతంగానంతా ఎదరే కూర్చొని చూస్తూ, వాళ్ళ సంభాషణ వింటున్న పెళ్ళి కొడుకు తండ్రి జోగారావుకు బాగా కోపం వచ్చింది.

తప్పక తను రంగంలోకి దిగాలనుకున్నాడు.


పైకి లేచి... పెళ్ళికొడుక్కి దగ్గరగా వెళ్ళి–

"అయితే నువ్వు ఇంకెవర్ని చేసుకుంటావురా పిచ్చి నా కొడకా! ఇదిగో వియ్యంకుల వద్ద తీసుకున్న అయిదు లక్షల కట్నం నేను తిరిగి ఇవ్వను! మర్యాదగా దేన్నో ఒకదాన్ని చేసుకో! ఇది నా ఆర్డరు. ఆఁ...!" అన్నాడు కండువాను విదిల్చి భుజాన వేసుకొని.

"కూల్ నాన్నా...కూల్! నువ్వు తీసుకున్న కట్నంకు తోడు ఇంకో అయిదు లక్షలు కట్నం వచ్చే మార్గం దొరికింది. ఇప్పుడు నేనే నీకు పది లక్షలు కట్నం ఇప్పిస్తాను...ఆఁ!" అన్నాడు పెళ్ళికొడుకు.

"పది లక్షలా?! ఎవర్రా ఆ పిల్ల?"ఆత్రుతతో నోరెల్లబెట్టి అడిగాడు పెళ్ళికొడుకు తండ్రి.

"పదిలక్షల కట్నం పిల్లను... పిలుస్తాను



చూడండి!" అని అటు తిరిగి...

"ఒరేయ్ ఈశ్వర్! మీ చెల్లిని తీసుకు రారా!" అన్నాడు పెళ్ళికొడుకు.

పథకం ప్రకారం ఓ గదిలో పెళ్ళి కూతుర్ని చేసి తయారుగా వుంచిన తన చెల్లెల్ని తీసు కొచ్చి పీటలమీద కూర్చో పెట్టాడు ఈశ్వర్.

దిక్కుతోచని పరిస్థితిలో ఏదీ పాలుపోక జుట్టు పీక్కొంటున్న లేచి పోయిన పిల్ల తండ్రి బాధతో అలా తల తిప్పి పిల్ల వంక చూశాడు.

ఆశ్చర్యంతో అదిరిపోయాడు.

మరుక్షణమే మనసులో హాపీ ఫీలవుతూ "ఓర్ మీ దుంపలెత్తగ!... ఈ పిల్ల ఎవరో కాదురా నా చివరి తమ్ముడి కూతురే! ఇది నీకు పెళ్ళాం కావటం నాకూ సంతోషమే!.. వెంటనే కట్టయ్ తాళి!" అన్నాడు లేచిపోయిన పిల్ల తండ్రి.

ఒక్క సెకను కూడా వేస్టు చేయకుండా పురోహితుడు మంత్రాలను చదువుతుంటే... బాజా భజంత్రీల గోల నడుమ ప్రేమానంద్ ఆ పిల్ల మెల్లో తాళి కట్టాడు.

పెళ్ళికొచ్చిన జనం ఆ నవ దంపతులను ఆశీర్వదించి... 'అమ్మయ్య పెళ్ళయిపోయిం' దంటూ గట్టిగా వూపిరి పీల్చుకున్నారు.

తరువాత...

"ఇంతకు ఆ పెళ్ళికూతుర్ని ఎలా మేనేజ్ చేసి పంపించావురా ప్రేమ్ !" అడిగాడు ఫ్రెండు ఈశ్వర్.

"ఏముందీ...తను లవ్వు చేస్తున్న ఆ చిన్ని గాడ్ని మంటపం బయట బైకుతో రెడీగా వుండమన్నాను.వాడు రడీగా వున్నాడు. ఇక మన ఫ్రెండ్సు సహాయంతో ఆ పిల్లను ఆ కాంపౌండు గోడ దూకించాను. హాయిగా వెళ్ళి బైకులో కూర్చొని వాడితో వెళ్ళిపోయింది. ఇప్పుడు తను తన ప్రియుడితో హాపీ...నేను నా ప్రేయసీతో హాప్పియో హాప్పీ!" అన్నాడు పెళ్ళికొడుకు.




# Reverse Gear
# వెనక్కి వెళ్ళే కథలు

గంగాధర్ వడ్లమన్నాటి- 9908445969

## అలా ఒప్పుకోను...

**"అదేమిటండి! హఠాత్తుగా ఉన్నట్టుండి మీ నిర్ణయం వెనక్కి తీసుకున్నట్టు చెప్పారా? మీకేమైనా మతి గానీ భ్రమించిందా? మనం విశాఖపట్నం నుండి విసుగు, విరామం లేకుండా విశాఖ ఎక్స్‌ప్రెస్ ఎక్కి... విజయవాడకి విజయవంతంగా వచ్చాం. తర్వాత ఇలా సభకి కూడా వచ్చేసాం. మీరు కూడా తెగ ఉబలాట పడి పోయారు. ఉత్సాహంగా ఈ సభకు ఉరకలేస్తూ వచ్చారు. మీకు అవార్డు ఇవ్వడానికి గాను, ముఖ్య అతిథి కూడా వేదిక మీదకి వచ్చేసారు. అలాంటిది మీరు ఇప్పుడు అవార్డు తీసుకోవడం ఇష్టం లేదనీ,అవార్డు తీసుకునే నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్టుగా అవార్డు కమిటీ వాళ్ళకి ఎందుకు మెసేజ్ పెట్టారు? అది కూడా నాకు ఓ మాట చెప్పకుండా....**



...పైగా ఇప్పుడు హఠాత్తుగా సభ నుండీ బయటికి వెళ్లిపోదాం పద అంటూ నన్ను తెగ తొందర పెడుతున్నారు. నాకు అంతా గందరగోళంగా ఉంది. అయినా... నా మానాన నేను ఇంట్లో ఓ మూల కూర్చుని నారింజకాయ్ తింటూ, వాట్సాప్ గ్రూపుల్లో మెసేజులు చూస్తుంటే, మీరే నన్ను తోడుగా రమ్మని పోరుపెట్టి నన్నింత దూరం తెచ్చారు. మోకాళ్ళ నొప్పులున్నా, మొగుడి కళ్ళలో సంతోషం చూద్దామని ఇంత దూరం వచ్చాను. కనుక, నేను మీతో సభ బయటికి రాను, మీరు చచ్చినట్టు ఈ అవార్డు తీసుకోవాల్సిందే. ఆ ఫోటో వాట్సాప్‌లో,ఫేస్ బుక్కులో అన్ని గ్రూపులకీ నేను గర్వంగా పంపాల్సిందే" తెగేసి చెప్పింది లక్ష్మమ్మ.

"ఇల్లు కాలి ఒకడేస్తుంటే,చుట్టకి నిప్పడిగాడంట నీలాంటోడే వెనకటికి. నీకు మతి గానీ పోయిందా?" అడిగాడు

"మతిపోయింది నాకు కాదు మీకు. మీరు విషయం వివరించకపోతే, నేను వినయంగా మీతో బయటికి రాను... సరేనా!!" గట్టిగా గదమాయించింది

"విషమ పరిస్థితుల్లో విషం కక్కి మాట్లాడకు, విషయం మొత్తం వివరంగా చెప్తాను, కానీ ఇప్పుడు కాదు బయటికి వెళ్లాక!"ఆమె చెవి గట్టిగా పట్టుకుని చెప్పాడు చెవిలో.

"అర్థమైంది!... ఈ అవార్డు సంస్థకి మా తమ్ముడు అధ్యక్షుడిగా ఉన్నాడనే కుళ్ళుతో, మీ కళ్ళు కుట్టుకున్నాయ్. ముళ్ళు గుచ్చుకున్నట్టు బాధపడుతున్నారు. అతిథులతో పాటుగా వాడి చేతుల మీదుగా ఈ అవార్డు తీసుకోవడం మీకు చిన్నతనం. అందుకే వంకలేనమ్మ డొంక పట్టుకు ఏడ్చిందనీ, ఇలా వద్దని మొరాయిస్తున్నారు. వాడంటే మీకు ముందు నుండీ చిన్న చూపు. పురుట్లోనే తండ్రిని పోగొట్టుకున్నాడు." అని ఇంకేదో చెప్పేంతలో...


"పురుట్లో తల్లిని పోగొట్టుకోవడం విన్నాను. కానీ ఇదెలా...?" అడిగాడు శేఖరం, బుర్ర గోక్కుంటూ సీలింగ్ వైపు చూసి.

"వాడు పుట్టగానే మా నాన్నకి గుండె పోటు వచ్చింది. అయినా ఇపుడు అదా ముఖ్యం?.. మా వాళ్లంటే మీకున్న చిన్న చూపు మరోసారి బయటపడుతోంది. అవునా కాదా చెప్పండి!" అని ఇంకేదో అనేంతలో...

"అబ్బే! అదేం కాదు! ఈ అనర్థం జరగడానికి మీ తమ్ముడు దరిద్రుడే కారణం. అయినా నీకు విషయం వివరంగా చెప్తానన్నాను కదా? ముందు మనం బయటకు వెళదాం పద!" అన్నాడు కాస్త కంగారుగా చేతులు నలిపేసుకుంటూ.

"సరే... వాడే ఈ అనర్థం జరగడానికి కారకుడు అయితే... ఆ అనర్థం ఏంటో కొంచెం అర్థం అయ్యేలా చెబుతారా?" అడిగింది.

"తప్పకుండా చెప్తాను! ఈ కుల సంఘం అధ్యక్షుడుగా ఉన్న మీ తమ్ముడే, ఈ అవార్డు నాకు రావడానికి ముఖ్య కారకుడు. అందుకే వద్దు అనేసాను."




"గొప్ప పని చేసారు... అయినా వాడే కారకుడైతే సంతోషించాలి కానీ కక్షతో ఊగిపోవడం ఎందుకూ... అసలు ఇపుడు ఏమైందని? వాడు మీ మీద అభిమానంతో... ఇదంతా చేసి ఉండొచ్చు. అదంతా మీకు అర్థం కాదు. అర్థం అయ్యేలా చెప్పినా మీకు అర్థం చేసుకునే బుర్ర లేదు... అందుకనే ఈ అవార్డు వద్దని వెళ్ళిపోతానంటున్నారు... అయినా వాడు మన కుల సంఘానికి అధ్యక్షుడయ్యడని మీకు ఇప్పుడే తెలిసిందా?... నిన్న మొన్న తెలియలేదా?" అడిగింది

"నిన్న,మొన్న కూడా నాకు తెలుసు. కానీ ఇలా అనుకోలేదు... ఇప్పుడే అవార్డు అమౌంట్ కూడా తెలిసింది."

"అయితే ఏమిటి?... అవార్డు అమౌంట్ బాగా తక్కువా?" అడిగింది ఆశ్చర్యంగా.

"కాదు ఎక్కువే! రెండు లక్షల రూపాయలు." చెప్పాడు విసుగ్గా.


"అవునా?! అంత పెద్ద అమౌంట్... మరి ఇంకేమిటి తీసుకోవడానికి నొప్పి!" అడిగింది.

"అసలు విషయం ఏంటంటే...మీ తమ్ముడు నా దగ్గర ఒక ఎనిమిది నెలల క్రితం, గడ్డం పట్టుకు బ్రతిమాలి ఓ రెండు లక్షలు తీసుకున్నాడు... తర్వాత అడ్డం తిరిగి... నెలలో ఇస్తానన్నవాడు... మూడు నెలలుగా మొహం చాటేసి, ఫోన్ కట్ చేయడం చేసాడు... ఇలా కాదని వాడు పనిచేసే ఆఫీసుకెళ్ళి... గట్టిగా కాలర్ పట్టుకుని అడగబోగా... ఇంకొక రెండు రోజుల్లో శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం చేతిలో పెట్టి మరీ మీకు డబ్బులు ఇచ్చేస్తాను బావ అన్నాడు. అప్పుడు దాని అర్థం ఏమిటో నాకు అర్థం కాలేదు. వాడు కుల సంఘం అధ్యక్షుడు అయ్యాక... నాకే ఆ కుల అవార్డు ఇవ్వాలని పట్టుబట్టి ఆ అవార్డు నాకు ఇప్పిస్తున్నాడు. దాంతో వాడు నాకివ్వాల్సిన రెండులక్షలు ఇలా చెల్లు అయిపోతుందని వాడి అతి తెలివి. అంతే తప్ప నాకు అవార్డు ఇప్పించాలని వాడికేం లేదు!" చెప్పాడు తేలిగ్గా.

"అదేమిటి అలా అంటారు? మీకు ఇవ్వాల్సిన డబ్బు ఇస్తున్నాడు... పైగా అవార్డు కూడా ఇప్పిస్తున్నాడు... ఇలా తీసుకోవడంలో తప్పేముంది?" అడిగిందామె

"అలా అనకు!... ఈ అవార్డు మామూలు అవార్డు అయితే నేను ఎగిరి గంతేసి మరీ తీసుకునే వాడ్ని. రెండు లక్షలు మాట తర్వాత. కానీ ఈ అవార్డు కుల సంఘం నుంచి ఇచ్చి తగలబెడుతున్నాడు వెధవ. ఆ కుల అవార్డు గాని నేను తీసుకుంటే, నాకు కుల గజ్జి ఉందని మిగతా రచయితలందరూ అనుకోరూ... పైగా అవార్డు తీసుకుని జీవితాంతం నేను ఆ నింద భరించలేను...

ఆ విషయానికి వస్తే, కులం అడిగే వాడినే నేను కులగజ్జి వెధవలా చూస్తాను. అలాంటిది అవార్డు ఎలా తీసుకుంటాననుకున్నావు? కాబట్టి వాడు ఇవ్వాల్సిన రెండు లక్షలూ నేను నష్టపోయినా పర్వాలేదు కానీ... ఈ అవార్డు మాత్రం తీసుకోను..." అంటూ ఆమె చేయి పట్టుకుని బరబరా సభ నుండి బయటకు ఈడ్చుకుపోయాడు.






# నెల నెలా నవ్వుల వెన్నెల

**ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు** కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు **ప్రతి నెలా ఒక అంశం మీద** హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.


## ఈ నెల అంశం- **తాగుబోతులు**


నిర్వహణ: **లాల్**


























రోజులో ఎన్ని బాటిల్లు తాగగలనో
తెలుసుకోవడానికే ఉదయం నుంచీ
తాగుతున్నా డియర్.
!?!



ఆ బ్రాందీ వాసన భరించలేక.. కాస్తంత
ఫినాయిల్ కలిపానంతేనండీ..!



ముందెన్నిసార్లు రిహార్సల్జేసినా.. చెట్టంత మొగుడ్ని బాదాలంటే...
నేను కూడా రెండుపెగ్గులు ఎయ్యాల్సొచ్చిందండీ!


ఎదవలకు రోడ్డు మీద
ఎట్టా నడవాలో కూడా తెలదు!
RTC


మన అబ్బాయి పచ్చి తాగుబోతు అని
చెప్పినా.... ఈ పిల్ల ఎందుకు పెళ్ళి
చేసుకొందో ఇపుడు అర్థమైందండీ!
చీర్స్
Omkar


ఇరవై ఏళ్ళ కింద మన దోస్తు గబ్బాల గాడికి
మందు తాగడం నేర్పింది నేనే... ఇప్పుడు వాడి
కిడ్నీలు పోయాయట.. వాడి ఫ్యామిలీ మెంబర్స్
అందరూ వచ్చి చితక బాది పోయార్రా..వా!
Seshi


నన్ను తాగించి.. నీ భార్య మాట విని
నువ్వు తాగకుండా పారిపోతావా...?
తాగాల్సిందేరా...!
రాగతి రమ


?

# పదానందం-25



కూర్పు: **పోపూరి విశ్వనాథ్, 9133197111**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ■ | 3 | ■ | 4 | |
| | ■ | 5 | | | | | ■ |
| 6 | 7 | | ■ | | ■ | | ■ |
| ■ | | ■ | 8 | | ■ | 9 | |
| 10 | | | | ■ | 11 | | ■ |
| | ■ | ■ | 12 | | | ■ | 13 |
| 14 | 15 | | | ■ | 16 | | |
| ■ | | ■ | 17 | | | ■ | |

**ఆధారాలు:**

**అడ్డం:**

1. దండుగ ఖర్చుని ఈ నూనెతో పోలుస్తారు (3)
4. కాపలా, పహారా (2)
5. బంధుత్వం (పెళ్ళిళ్ళు మొదలైనవాటికి) (5)
6. అణకువ, పెద్దలపై భక్తి తిరగబడింది (3)
8. లోతైనప్రదేశం (2)
9. వ్యవసాయం (2)
10. లోకజ్ఞానం లేనివాడు తిరగబడ్డాడు (4)
11. మంచి (2)
12. ఒక నది (3)
14. ఈ రాజ్యం మనమీద కక్షకట్టింది (4)
16. సన్నగా ఉన్నవారిని ఇలా అంటారు (3)
17. పొలంలోనూ, ఇంట్లోనూ పనిచేసే పాలేరు తిరగబడ్డాడు (3)

**నిలువు**

1. రాబడి (3)
2. గొడవ తలక్రిందులైంది (3)
3. తెలుగువారి ప్రియమైన ఊరగాయ (4)
4. ఒక మషాల దినుసు (5)
7. ఆకర్షణీయం (3)
8. రహస్యంగా చేసుకున్న లలూచి (5)
10. జామాత పైకొచ్చాడు (3)
11. మేనత్త మేనమామ పిల్లల వివాహ సంబంధం (4)
13. ఏకాకి (3)
15) ప్రీతి (2)


**పదానందం-24 సమాధానం**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 జా | గా | 2 రం | ■ | ■ | 3 ఆ | ■ | 4 చు |
| గు | ■ | గ | ■ | 5 అ | రా | 6 చ | కం |
| ■ | 7 అ | వ | మా | నం | ■ | ర | ■ |
| 8 ల | ■ | ల్లి | ■ | త | ■ | 9 ఖా | 10 దీ |
| ద | ■ | ■ | 11 ఫి | రం | 12 గి | ■ | పం |
| 13 గు | త్ | జ | రా | ■ | రా | ■ | ■ |
| రు | ■ | ■ | యిం | ■ | 14 కీ | 15 పా | తు |
| 16 పె | ళ్ళి | చూ | పు | లు | ■ | త | ■ |


**ఈ నెల సమాధానం**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 ఆ | ము | 2 దం | ■ | 3 ఆ | ■ | 4 గ | స్తీ |
| దా | ■ | 5 వా | వి | వ | ర | స | ■ |
| 6 యం | 7 న | వి | ■ | కా | ■ | గ | ■ |
| ■ | ద | ■ | 8 లో | య | ■ | 9 సా | గు |
| 10 డు | రు | మ | పా | ■ | 11 మే | లు | ■ |
| ల్లు | ■ | ■ | 12 య | ము | న | ■ | 13 ఒం |
| 14 అ | 15 మె | రి | కా | ■ | 16 రి | వ | ట |
| ■ | ప్పు | ■ | 17 రి | బా | కం | ■ | రి |

Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P




డా॥ కె.వి.రమణాచారి గారు
టి.టి.డి. ఈవో గా పని చేసిన
కాలంలో ఆయనకు ఎదురయిన
పరీక్షలు... విజయాలు...
అన్నీ అద్భుతాలే!
ఆ అద్భుతాల సమాహారం




ప్రతులకు సంప్రదించండి-
సాహితీ ప్రచురణలు, 33-22-2, చంద్ర బిల్డింగ్స్,
సి.ఆర్. రోడ్డు, చుట్టగుంట, విజయవాడ-520 004
ఫోన్: 0866 2436643

వెల: 150 రూపాయలు

Hasyanandam October-2025 RNI No. APTEL 08387/01/1/2003-TC





# అక్షజ్ఞ పబ్లికేషన్స్

ప్రచురణలు అభిరుచికి దర్పణాలు





రమణ గారి రచనలు

బాపు గారి బొమ్మలతో









AKSHAGNA PUBLICATIONS





ముళ్ళపూడి వెంకట రమణ గారి
పుస్తకాలు ఏడూ విడిగా
కొనుక్కుంటే..1475/- అవుద్ది!
ఓల్ మొత్తం ఒకేసారి కొంటే..
175/- కన్సెసను ఉండుద్ది !
అంటే 1300 /-
పోస్టల్ చార్జీలు తప్పవండోయ్



ఇంకొన్ని ప్రచురణలు...

ముళ్లపూడి శ్రీదేవి: రమణీయ శ్రీ భాగవతం.
బ్నిం: బాపుగారితో నేను, మిస్సస్ అండర్‌స్టాండింగ్, మరపురాని మాణిక్యాలు.
తనికెళ్ల భరణి: శివ చిలుకలు, భరణీయం. ఎమ్వీయల్: ముత్యాలముగ్గు, అధిక ప్రసంగం
చేంబోలు శ్రీరామ శాస్త్రి: సిరివెన్నెల తొలిగురువు, మనిషికి మరమ్మత్తు.

Scan the code for Akshagna Books

## Akshagna Publications

Phone: 8712729057, 8341450673, Email: akshagna.kruti@gmail.com
మా చిరునామ :12-11-1364, Parasara Apartments, 2nd Floor, Bouddha Nagar, Warasiguda,
Secunderabad 500061